శ్రీమతి కళ్ళేపల్లె వెంకటరమణమ్మ,
పత్రికాధిపురాలు.

Reg. No. M. 1587.

# ఆంధ్రలక్ష్మి.

సంపుటము 2. మాసపత్రిక. సంచిక 1.



# రాజపోషకులు.

శ్రీజనార్దనసోధి దివాన్ ఒక్షీ మహాపాత్రులుంగారు, మాల్కుదారు బారువ.

శ్రీవరదా కామేశ్వరరావు నాయుడుగారు.

శ్రీ శ్రీ శ్రీ మహారాణీ సాహెబా వారు, తునిసంస్థానము.

శ్రీ శ్రీ శ్రీ రాణీ కాకర్లపూడి అప్పలనరసాయమ్మఅయ్యగారు
రామచంద్రపురం.

శ్రీమతి వాద్రేవు పద్మనాభమ్మగారు, పిఠాపురం

# పోషకులు.

శ్రీమతి గాడె చూడుకుడతమ్మగారు
,, గజవిల్లి సుభద్రమ్మగారు
,, దిగుమర్తి రాజ్యలక్ష్మమ్మగారు
,, కొండేపల్లి వెంకటరమణమ్మగారు
,, ఉన్నవ మహాలక్ష్మమ్మగారు
,, పేర్ల అన్నపూర్ణమ్మగారు
,, చోరగుడి కైలాసమ్మగారు
,, దుగ్గిరాల రమణమ్మగారు
,, కోమర్రాజు లక్ష్మీనరసమ్మగారు
,, వేముల చంద్రమతమ్మగారు
,, చతుర్వేదుల సుబ్బమాంబగారు

మ. రా॥ రా॥ రావుబహద్దూరు సత్యవాడ సూర్యనారాయణ ప్రసాదరావు (పంతులుగారు
,, వైశ్యరాజు సూరయ్యరాజు గారు
,, ఆత్మకూరి బుచ్చయ్యశ్రేష్ఠి గారు

మ॥ రా॥ రా॥ ఆయుర్వేదరత్న బి. శ్యామసుందరరావు బహద్దర్

,, బెండాళం మృత్యుంజయనాయుడు గారు

,, బల్లిడి నారాయణనాయుడు గారు

,, పలపల కామోజీనాయుడు గారు

,, కోశా అప్పారావు నాయుడు గారు

,, అప్పికట్ల తుంబనాథం పంతులు గారు

,, ముదుకట్ల శీతారామయ్య భుక్త గారు

,, నల్ల శివ్వయ్య గారు

## సహాయములు.

శ్రీమతి వరహాగిరి వెంకటసుబ్బమ్మ గారు

,, మారెళ్ళ సుబ్బలక్ష్మమ్మ గారు

,, ఇంద్రకంటి వెంకటసుబ్బమ్మ గారు

,, బంపపల్లి వెంకటరత్నమ్మ గారు

,, తాడిమేటి శేషగిరమ్మ గారు

,, శంఖాన శీతాయమ్మ గారు

,, కొమ్మార్లు వజ్రమ్మ గారు

,, చేమళ్ళ లక్ష్మీబాయమ్మ గారు

,, ఉన్నవ వెంకట సత్యనారాయణమ్మ గారు

,, కొల్లూరు సోదెమ్మ గారు

,, పులిపాకం వెంకటరమణమ్మ గారు

,, కావలి వెంకటకృష్ణమ్మ గారు

మ॥ రా॥ రా॥ వేమూరి లక్ష్మీనారాయణరావు గారు

,, పోచిరాజు రాజేశ్వరరావు గారు

,, మంత్రిప్రగడ రామలింగస్వామి గారు

,, అక్కినపల్లి కన్న వ్యాపారులు గారు

,, నూతి రామమూర్తి గారు

,, కొంచాడ సన్యాసిబుద్ధిగారు

,, నాళం రామలింగయ్యగారు

,, శ్రీ రాజా విక్రమదేవ వర్మగారు

మ॥ రా॥ రా॥ ప్రభల లక్ష్మీనరసింహాపంతులుగారు

,, కల్లేపల్లె రాజేశ్వరరావుగారు

,, కల్లేపల్లె యజ్ఞవరహామూర్తిగారు

,, తాటికొండ లక్ష్మీనారాయణగారు

,, కల్లేపల్లె పార్వతీశ్వరశాస్త్రిగారు

,, జయంతి లచ్చయ్యపంతులుగారు

,, మోటమ్మరి సీతారామయ్య గారు

,, కోట్ని కృష్ణమూర్తిశ్రేష్ఠిగారు

,, తిత్తి బలరామయ్య నాయుడుగారు

,, తిత్తి జానకిరామయ్య నాయుడుగారు

,, అయినాల బాపనయ్య నాయుడుగారు

,, మేడిమి వెంకటస్వామినాయుడుగారు

,, దూసా బలరామస్వామినాయుడుగారు

,, శ్రీ జనార్ధనపాధి ఖడరిగాగారు

,, సెట్టి అప్పలస్వామి నాయుడుగారు

,, మజుందారు శ్రీనివాసరావుపంతులుగారు

## ఆంధ్రలక్ష్మి. మొదటిసంపుటము.

ఇందు గుర్నాణీ వాసంతికానవలలును, నీతి మత సంఘాది విషయిక లేఖలు, కథలు, వ్యాసములు, పద్యములు, పాటలు, మంగళహారతులు మొదలగునవి గలవు వెల రు 2-00 పోస్టేజీ ప్రత్యేకము.

ఆంధ్రలక్ష్మి చందాదారులకు సగము వెలకే ఈయఁబడును.

# పత్రికాస్వీకారము.

ఈక్రిందిపత్రికలను కృతజ్ఞతాపూర్వకముగ నందుకొంటిమి:

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | కృష్ణాపత్రిక | వారపత్రిక | చందా | 4 0 0 | బందరు |
| 2. | దీనబంధు | ,, | ,, | 3 0 0 | బందరు |
| 3. | పినాకినీ | ,, | ,, | 5 0 0 | అనంతపురం |
| 4. | బాలభారతి | ,, | ,, | 3 0 0 | అనంతపురం |
| 5. | ధర్మసాధని | ,, | ,, | 3 0 0 | కాకినాడ |
| 6. | స్వతంత్ర | ,, | ,, | 1 8 0 | గుంటూరు |
| 7. | గుంటూరు | ,, | ,, | 4 0 0 | గుంటూరు |
| 8. | రైతు | ,, | ,, | 4 3 0 | తెనాలి |
| 9. | నీలగిరి | ,, | ,, | 4 0 0 | నల్లగొండ |
| 10. | మాతృసేవ | ,, | ,, | 4 0 0 | తాడిపత్రి |
| 11. | దేశసేవ | ,, | ,, | 4 0 0 | ఆలమూరు |
| 12. | క్షత్రియపత్రిక | పక్షపత్రిక | ,, | 3 0 0 | ఈగావారిపాలెం నత్యవేడుపోస్టు |
| 13. | శ్రీవైఖానస | ,, | ,, | 2 8 0 | ,, |
| 14. | దర్బార్ | ,, | ,, | 2 0 0 | గుంటూరు |
| 15. | ఆర్యప్రభ | ,, | ,, | 1 8 0 | కాకినాడ |
| 16. | ఆదిక్షత్రియ | మాసపత్రిక | ,, | 2 0 0 | రాజమండ్రి |
| 17. | బాలభారతి | ,, | ,, | 1 0 0 | కాకినాడ |
| 18. | మధురభారతి | ,, | ,, | 3 0 0 | తెనాలి |
| 19. | కళ | ,, | ,, | 4 0 0 | మద్రాసు |
| 20. | వర్ణాశ్రమధర్మసంస్థాపనము | | ,, | 1 0 0 | కావలి [బ |
| 21. | శ్రీయాదవపత్రికాళిక | | ,, | 2 0 0 | అల్లిపూలగుం |

# విషయసూచిక.

1. ప్రార్థనము:— శ్రీయుత కల్లేపల్లె శివరామయ్యగారు.
2. బాలవినోదకథ:— పత్రికానిపురాలు
. . సుభాషితరత్నావళి:— గాణాపత్య కల్లేపల్లె వెంకటసుబ్రహ్మ
4. స్త్రీలకెట్టివిద్యయావశ్యకము:— నీలగిరి న్యాయశాస్త్రిగారు
5. శిశులాలనము:— "తల్లి"
C. సతీహితము:— ఒకబాలిక
7. అనసూయ:— శ్రీమతి నేముల చంద్రమణమ్మగారు
8. జనార్దనుడు:— శ్రీయుత వారణాశి రామలింగమూర్తిగారు
9: జననీహితబోధ:— శ్రీయుత కురవి రామశాస్త్రిగారు
10. సరళ:— ఒకబాలిక
11. పాతివ్రత్యము:— శ్రీమతి వాండ్రేవు పద్మనాభమ్మగారు
12. ఉషాపరిణయము:— శ్రీయుత కల్లేపల్లె శివరామయ్యగారు.
13. మా ఆంధ్రలక్ష్మి:— శ్రీయుత క॥ సీతారామయ్యగారు

---

## మీమాంస.

ఇది వేదాంతశాస్త్రమాంధ్రమున నున్న కొఱతం దీర్చుటకును, పూర్వుల యధ్యయనాధ్యాపనమార్గములు సులువుగా తెలుపుటకును, ప్రాచీనార్వాచీన సాంప్రదాయముల విమర్శించి యేకముఖముగ నడిపించుటకు నుద్దేశింపఁబడి మ॥రా॥శ్రీ విద్వాన్ కోపల్లె శివకామేశ్వరరావుగారిచే ప్రచురింపఁబడుచుండు మాసపత్రిక చందా సం॥రం 3-0-0 వలయువారు:— మీమాంసా సంపాదకులు, తెనాలి అని వ్రాసినబడయఁగలరు.

---

# జన్మదినోత్సవ,

## ఆశీర్వచన పంచరత్నములు.

అమరులనునాంధ్రనాయకు • లమృతమనెడు
నాంధ్రదేశాభివృద్ధిని • సంగఁగోరి
ఆంధ్రరాజ్యంబనెడు సస్య • తాబ్ధిఁదరువ
నవతరించు మహాలక్ష్మి • ఆంధ్రలక్ష్మి.

వత్సరమునిండె రెండవ • వత్సరంబు
నేటినుండియు మొదలిడె • నెలబాల
వికఁగాన్వుపుమా! నీవు • నెల్లవారు
మెచ్చురీతిఁబ్రవర్తించి • మెప్పుఁగొనుము.

హాళి నిను పోషకులును స • హాయు లోలి
నాదరింప మహారాజు • లర్థమొసఁగ
సతులయందును సామాన్య • జనులయందు
జ్ఞానమువివృద్ధిఁజేయఁగ • బూనుకొనుము.

శైశవంబున మెండరి • ష్టములు వాని
దాటనేరికిశక్యంబు • దైవముకృపఁ
బోషకుండిన గాన నా • భువననేత
చిరసుఖంబిచ్చి నిన్నుర • క్షించుగాత.

చంద్రునకునూలుపోగన్న • సామ్యమునను
బాల! నేనిచ్చుకాన్కయీ • పంచరత్న
మాలయేగాని నినువన • మాలికరుణ
బ్రోచుచల్లపుడాయురా • రోగ్యములిడి  క॥ వె॥ ౨॥

# విజ్ఞాపనము.

సోదర సోదరీ మణులారా!

దయామయుండగు జగదీశ్వరుని కృపయు మీయాదరము నుమాయందు గలుగుటచే మాఆంధ్రలక్ష్మి ద్వితీయ సంపుటము ప్రథమసంచిక మీదరిచేరఁ గలిగినది. ఇదివరకుఁగల యాదరాభిమానముల నీవత్సరమునఁ గూడజూపి, బాలిక యగుటచే ముద్దుముచ్చటల నాదరించి పోషించుభారము మీయందున్నయది.

2. ఈసంచికను జనవరి తేదీ 1. ది. వి.పి. గాఁబంపఁదలచితి నని ప్రచురించి యుంటిని. కాని మాచందాదారులలో కొందఱు గతసంవత్సరపుచందా నిదివరకుఁ బంపకుండుట చేతను, తక్కినవారి ప్రత్యుత్తరములు సకాలమునకుఁ జేరకపోవుట చేతను, విలంబమై ప్రచురించినటులనే జరుపక యథాప్రకారముగ నీసంచిక పంపుకొంటిని. రెండవసంచికను వి. పీ గా నంప నిశ్చయించితిని. దయాపూర్వకముగ స్వీకరింపఁ బ్రార్థించుచున్నాను. వి.పీ.లవలన మీకును మాకును వృథావ్యయమగును గాన మనీయార్డరుద్వారా పంపిన నుత్తమము.

3. గతసంవత్సరమునకన్న నీసంవత్సర మెక్కుడుశ్రద్ధతోఁ బనిచేసి, సచిత్రకలచే నీపత్రికనలంకరింప వలెననియు గ్రంథమాలనుగూడ స్థాపించి వెనుకఁబడియుండు స్త్రీలయందును, జన సామాన్యమునందును జ్ఞానమును బ్రసరింపఁజేయ వలయు ననియు నభిలాషగలదు. అందులకు మాసోదర సోదరీమణుల యభిమానమే ప్రాధాన్యము.

4. మనదేశమునఁ గళాశాలలు దక్క నితరవిద్యా సాధనములేవియు లేవనియు, నిచటి కళాశాలావిద్యార్థులకన్న పాఠశాలల కెన్నఁడును బోని పాశ్చాత్యదేశపు కార్మికులెక్కుడు చాకచక్యముగలిగి యుందురనియు ఆదేశమున జ్ఞానమును వ్యాపింపఁజేయునవి పత్రికలేగాని కళాశాలలు గావనియు, తమకుఁ దెలియని విషయముగాదు. గాన దేశభాషను గౌరవించియు, దేశభాషాపత్రికలఁ బోషించియు, మీ బాలికల పత్రికాపఠనా కుతూహలలఁ జేసియు, వ్యర్థములు, నికృష్టములు నగు వ్యవహారములయందిపుడు వెచ్చింపఁబడుచుండు ధనమును, కాలమును, శక్తిని స్త్రీవిద్యాభ్యుదయమునకై వినియోగపడునటులఁ జేసి పాటుపడఁ బ్రార్థింపుచున్నాను.

అందులకు పరమదయాపరుండగు పరమేశ్వరుఁడు తోడుపడుగాత. ఎవరెంత కృషియొనర్చినను ప్రధానమగునది ధనముగాన నాసోదర సోదరీ మణులందఱు నీపత్రికను బోషించుటయేగాక తమబంధు మిత్రాదులనుగూడఁ బ్రోత్సాహపఱచి సాయమొనర్పఁ జేయ బ్రార్థింపుచున్నాను. మఱియు నాయుద్యమమునకు ధనరూపముననే కాక స్త్రీవిద్యాభ్యుదయ కరములగు వ్యాసాదిసద్రచనా రూపముననుయథాశక్తిని సాయపడి మాకుఁ బ్రోత్సాహమొసంగఁ గోరుచున్నాను.

:0:

శ్రీ

# ఆంధ్రలక్ష్మి.

శా॥ శ్రీ రమ్యంబగు నాంధ్రదేశమహిళా శ్రేణీకరోద్భాసమై
నాకీలోక ముఖోగతాంధ తమసా జ్ఞానార్క విజ్ఞానమై
ధీరోదార వివేకముఖ్య సుగుణా ధేయంబునై యింపు సొం
పారన్ వర్ధిలి "ఆంధ్రలక్ష్మి" మనుమీ ఆచంద్ర తారార్కమున్.

సంపుటము 2. } బరంపురం, గంజాంజిల్లా. మార్గశిరము - డిశంబరు ౧2. { సంచిక 1.

## ప్రార్థనము.

చ॥ పరమదయాసముద్ర! తొలి * వర్షము నిండె, ద్వితీయమైన వ
త్సరము దొడంగె, నీకృపను * సత్కవిపాళి సహాయపోషణా
దరణల నాంధ్రలక్ష్మి శిశు * వన్వయి బాల్యము దాల్చె నింక నే
వరము లొసంగి బ్రోచెదవొ * భారము నీయదె లోకనాయకా!

ఉ॥ శైశవమందు పుత్రికలు * స్వాస్థ్యముతోఁ బరిపోషమంది నీ
కాశమునందఁ గాఁ గలరు * గావునఁ దల్లి మెచ్చాలు, బాల్యపం
కేశపుఁ జేర్చి తంత్రములయు * దీనము గావుఁ దానిఁ గ్రాచి దే
శాశయ మాంధ్రలక్ష్మి బడ * యున్నది యాగదె లోకనాయకా!

# బాలవినోదకథ.

ఓవూళ్లో ఓ పేనువుండేది. అది మంచినేర్పరి. ఎంత బలవంతులైనా దానితో స్నేహముగావుండాలి గాని దానికి కోపం తెప్పించకూడదు. తెప్పించారా వాళ్లను తన వుపాయంచేతనో నాశనంచేసేది. అందుచేత అందరూ దానికి భయపడేవారు. అది వులవచేను వేసుకుంది. ఆసంవత్సరం దేశమంతటా వులవలపంట పాడైపోయింది. ఈ పేనుచేనుమాత్రం బాగాపండింది. రాజుగారిగుఱ్ఱాలకు వులవలు దేశంలో యెక్కడా దొరకడంలేదు. వెతికించగా వెతికించగా ఈ పేనుచేను కనిపించింది. ఆచేనంతా తీసికొనిరావలెనని రాజుగారు ఆజ్ఞాపించారు. మంత్రులు మొదలైన రాజుగారినౌకర్లు అందరూ భయపడ్డారు. ఆపేను మహాచెడ్డది. దాని చేనుజోలికి పోయినవాళ్లను బ్రతుకనీయదు. చంపేస్తుంది అని రాజుగారితో చెప్పారు. ఆమాటలు రాజువిని నవ్వారు. మీరంతా వెఱ్ఱివాళ్లన్నారు. గోరంతో చిటుక్కునరాకిస్తే పేను చస్తుంది. అదేమిచేయగలదో చూదామురండి అని రాజుగారు ఆచేనుదగ్గరకు వెళ్లారు. పేనువస్తే చంపేస్తారు. యేమీభయంలేదు అని చేనంతాకోయించి తన కోటలోనికి మోయించుకొని వెళ్లిపోయినారు. అగుపడితే యెక్కడచంపేస్తారో అని జడిసి పేను దాగుంది. రాజుగారు చేనంతా మోయించుకొని వెళ్లిపోయినతరువాత ఆపొలంలో యేడుస్తూ కూర్చుంది. ఆపొలందగ్గిరవున్న ఓ తేలు పేనమ్మా యెందుకు యేడుస్తున్నావని అడిగింది. నీవేమి ఆర్చేదానివా? తీర్చేదానవా?

నీకెందుకు పో. అని పేను అంది- అందుకు తేలు పేనమ్మా నీ వేమి
చేయమంటే చేస్తాను చెప్పు అంది- పేను జరిగిన కథ అంతా చెప్పి
తేలమ్మా! నీవు వెళ్లి రాజున్న మేడలో రాజు మీసాలు దువ్వు
కొనే దువ్వెన వుండే పెట్టెలో దాగివుండు- రాజు దువ్వెన కోసం
అందులో చెయ్యి పెట్టగానే కుట్టు అంది అలాగే చేస్తానని చెప్పి తేలు
తిన్నగా వెళ్లి ఆ పెట్టెలో దాగుంది- పేను కూడా రాజుగారి కోట
లోకి వెళుతూ వుండగా దారిలో వో నాగు పాము కలిసి పేనమ్మా!
పేనమ్మా! ఎక్కడికి వెళుతున్నావని అడిగింది- నీ వేమి ఆర్చే
దానవా? తీర్చేదానవా? నీదారి నీవు పో. అని పేనన్నాది-
నీ వేలాగు చేయమంటే ఆలాగున చేస్తాను చెప్పు అని పాము అంది
పేను జరిగిన కథ అంతా చెప్పి పామమ్మా! నీవు రాజుగారి మే
డలో వారి చేతికఱ్ఱ వుండే చోటున దాగివుండు- అక్కడికి రాజు
రాగానే పొడిచి చంపు- అలాగే చేస్తానని చెప్పి పాము తిన్నగా వె
ళ్లి చేతికఱ్ఱ చాటున దాగివుంది- పేను కూడా తిన్నగా వెళ్లి రా
జు మీసాలలో దూరింది- రాజు వొక్కడూ కుర్చీమీద కూర్చొ
ని పుస్తకం చదువుకొనుచుండగా రాజుగారి మీసంలో చిటు
క్కున కుట్టింది- రాజు మీసం గోక్కున్న కొలది కుట్టుతూనే వుం
ది చేతికి దొరకదు- రాజు దువ్వెనతో దువ్వి లాగివేయాలని పె
ట్టెలోని దువ్వెనపైకి చెయ్యి వేయగానే తేలు కుట్టింది- తేలును చం
పుదాం అని చేతికఱ్ఱ దగ్గరకు వెళ్ళేసరికి పాము పొడిచింది- వెంటనే
విషము తలకెక్కి రాజు చచ్చిపోయాడు- తేలు పాము పేను వాటి

పాటియిళ్లకు వెళ్ళిపోయాయి- రాజువచ్చిపోగానే జడిసి రాజు గారినౌకర్లు పేను చేనంతా పంపించేసారు- పేను సుఖంగా యెప్పటిలాగావుంది- కథకంచికి వెళ్ళింది-మనం యింటికివచ్చాం-

——:0:——

# సుబాషితరత్నావళి.

౨౭ ధనవంతులు లుబ్ధాత్ములైన ధర్మమాచరింపనియెడల ధనాశా పిశాచగ్రస్తులెల్ల గాదెలోని ఎలుకలవలె వర్తించెదరు సుమా.

౨౮ మానవు లీషణంబులంజిక్కిన మాపక్షముండూకవత్ సుమా.

౨౯ కర్మ్షల కలిమిచే కాపురంబు వెళ్లబుచ్చని కాపురుషులబ్రతుకు నీతిశాకిచందంబు సుమా.

౩౦ దురాశాపరుల దుఃఖము అనావృష్టి వత్ సుమా

౩౧ అల్పసంతోషుల యానందము సువృష్టి వత్ సుమా

3౨ దుర్వినిరోధకుల వైరాగ్యము వృద్ధవారాంగనా వత్ సుమా

33 తనకలిమి యింద్రభోగము తనలేమి నరకము అనివిచారించువాడు ఒడ్డునపడ్డ చేపవలె పరితపించెదరు సుమా

3౪ కలిగినదానితో కామితము తీర్చుకొను వానితృప్తి అమృతపానవత్ సుమా

3౫ పరులధనము నాశించుట మరుమరీచికాజలవత్ సుమా

3౬ పరకాంతాపేక్ష జాలంబునంజిక్కిన మత్స్యవత్ సుమా

3౭ సంసారములోని అరుసోద్యము సముద్రమునందలి పాటు పోట్లవంటివి

(శేషము.)

# స్త్రీలకెట్టి విద్య యావశ్యకము.

స్వకుటుంబపాలనా సమర్థత వహించుటకు స్త్రీలు విద్యావంతురాండ్రుగా నుండుట యవసరమను విషయము సర్వజన సమ్మతము. స్త్రీలు విద్యాభ్యాసమున కర్హులా? యనర్హులా? యనువిషయ వివాదమున కిపుడవకాశము లేదు. అది యేనాఁడో యంతరించి ముద్దియలకు విద్దియం గఱచుట మేలని సకలజనులచే నిపు డంగీకరింపఁబడి, అనుగంటి మొదలంట నశింపనున్న తొల్లింటి స్త్రీవిద్య మరల దలయెత్తి వర్ధిల్లుచున్నది. కొందఱు అభిమానధను లిపుడు తమ సుదతులకుఁ దామే స్వయముగా విద్య గఱపి వివేకరాండ్రనుగాఁ జేయుచున్నారు. మరికొందఱు బాలురవలెఁ దమ బాలికలను బడులకంపి విద్య నేర్పించుచున్నారు. శక్తిగలవారు కొందఱింటనే పదుతైదుల్వ యుపాధ్యాయినుల నుంచి తమకట్టెనుట బొట్టియలకు చదువుఁ జదివించుచున్నారు. స్త్రీలకు విద్యగఱపుట యనర్థకమని మాత్ర మిపు డెవ్వడు నుడువు మానవుఁడు గాన్పింపఁడు. సరియే. దేశాభ్యుదయమున కిదియొక శుభసూచకమే. కాని స్త్రీల కెట్టివిద్య యావశ్యకమో మనవారండ్రిపు డూహించుటలేక, అంధగోక్షేత్రన్యాయముగా వర్తించుచున్నారు. అందువలన మనకందువు లెందఱో విద్యాగంధ మెఱింగియుఁ జెడుగులకు బాల్పడుచున్నారని చెప్పుటకే కాదు; సదృశముగాఁ జూపుటకు సహితము సాహసింపుచున్నాము. ఆచెడుగు లిట్టివి యని ప్రస్తుతము నిరూపించినచో తెలి

యని బాలికలకెల్లఁ దెలిపి, వారికి దుర్మార్గముఁ జూపినవార మగుదు మేమో యని జంకి యూరకొను చున్నారము. ఆ హేయమగువర్తన లిట్టివియని యనుకొనుటకే లజ్జించుచున్నాము. ఆ దుర్మార్గప్రవర్తనము వలన — ఆ దుర్గుణములవలన — ఆ చెడుగుణమువలన — ఆ కారణములవలన విద్యకు గౌరవము కలిగి వివేకురాండ్రగుటకు మారుగా స్త్రీలెందరో యవివేకురాండ్రై జాతి మత దేశములకు నేక కళంకములను సంపాదించినవారగుచున్నారు గదా యని విచారమొందుచున్నాము. విద్య నేర్చియు నీతిబాహ్యవృత్తిం బనులొనర్చి జీవితమును హేయపరచి జీవించుటకన్న విద్యలేక నీతిగలిగి కలిగిన కలియంబలి భుజించి పేరు ప్రతిష్ఠలతో జీవయాత్ర ముగించికొనిపోవుటయే మేలుగదా! విద్యవలన ప్రయోజనమేమి? దాని గ్రహింపవలదా? తదుద్దేశమును నెరవేర్పలేక, కలిగెడు చెడుగులెల్ల విద్యగఱపుటవలన గలిగెనని తలంచుట యవివేకమును బ్రదర్శించుటయే గదా? విద్య నీరమువంటిది. నీరు మొకప్పుడు తప్తలోహమునఁబడి నశించుచున్నది. ఆ నీరు మొకప్పుడు తామరాకులపైఁబడి తళతళ మెఱయుచున్నది. ఆ నీరమే యొకప్పు డంతస్సార శుక్తిమధ్యమునఁబడి మౌక్తికమగుచున్నది. అట్లియగాని మోము బాగులేక నద్దమును బ్రద్దలుగాఁ జేయుట యవివేకము.

విద్య - నగలు లేకయే మొగమును బ్రకాశింపఁజేయు విద్య — భూషణముగా, గుప్తముగానుంచఁబడిన విద్య — సుఖకరియగు

విద్య—భోగకరియగు విద్య-గురువులకు గురువై హితాహిత
ములబోధించు విద్య-దేశాంతరములందు బంధుజనులవలె ను
పచరించు విద్య—పరమాత్మునివలె మోక్షమిచ్చు విద్య—
ఇష్టదైవమువలె నభీష్టముల నిచ్చు విద్య-రాజపూజ్యమగు విద్య-
తెన్నులుగలిగి వానిపశుప్రాయునిగాఁ జేయు విద్య—నేమోల:—
సకల సుఖములకుఁ గేంద్రస్థానమగు విద్య పురుషుల కెట్లో
స్త్రీలకట్లవసరము. స్త్రీలకనవసరమనుట; అనర్థదాయకమను
ట; యుక్తాయుక్త విచక్షణ లేకపోవుట. "విద్యావిహీనః పశుః"
అను పూర్వోక్తి పురుషులకే చెల్లును గాని స్త్రీలకుఁ జెల్లదు
కాబోలు? మగలు విద్యనభ్యసించి, మగువలు విద్యలేక ద్వి
పాదపశుప్రాయులుగానుండిన పురుషులకు స్త్రీలర్ధశరీరిణు లగుట
కెట్లు? అట్లుకో: ఆదాంపత్య మర్ధనారీవేషముగ నుం
డకుండునా? అనుకూలదాంపత్యము ఘటిల్లునా? సతి పతికిఁ
దోడై పాతివ్రత్యము సరిగా నిర్వహింపఁ గలుగునా? విద్యా
విహీనురాలగు భార్య వ్యర్థప్రసంగములతో, కర్ణకఠోరములగు
సంభాషణలతో, కలహములతోఁ గాలముబుచ్చి భర్తను నిద్ర
బోనిచ్చునా? సర్వకాల సర్వావస్థలయందు సహచారిణియగు
భార్య విద్యాగంధ మెఱుంగక నసహ్యముగా వర్తించుచుంట
ట కెవ్వనికైన నిష్టముండునా? సంసారము నడుపుటకు భార్యయే
సాధి గాని భర్త కాడు. దేశమందైకమత్యము గుదురుటకు
స్త్రీలే కారకులుగాని పురుషులు కారు.

స్త్రీలకు విద్యాస్వాతంత్ర్య మవసరము. అందు యుక్తాయుక్తవిచార మత్యంతావశ్యము. పురుషవిద్య యనవసరము. అట్టివిద్య యువిదల కనర్థదాయకము. గృహపరిపాలనావిధు లెఱింగి, శిశుపోషణ క్రమమూరసి, బాలశిక్షావిధాన మభ్యసించి, గణితారోగ్య పాకశాస్త్రముల నేర్చి, నీతి మతాచార దైవభక్తియం దారితేరి, ఇహమునందుకీర్తిని పరమందు సుఖము నిచ్చు విద్యయే స్త్రీలకు ముఖ్యావసరము. భౌతికవిషయము లెఱింగి విశ్వమునుగూర్చిన విశ్వాత్మకుని మహిమ లిట్టివియని తెలిసికొని భగవద్భక్తిని గుదుర్చుకొనుటకు భూగోళ ఖగోళజ్ఞాన మింతుల కొకింత యావశ్యకము. పని పాటలంతగా లేక నింటనే సదా కూరుచుండుపడంతులు చిత్రలేఖనా నైపుణ్యము నార్జించుటయు, కుట్టుపనులు నేర్చికొనుటయు యుక్తము. లౌకికాధికారముల కాశించికొనుట తప్పక ప్రవేశించుటకుఁ జూచికొనుచున్న పురుషులు. గీర్వాణవిద్యాభ్యాసము చేయుదురన్న యాశయుమిక లేదు. అందువలన సంస్కృత మనుగంటుటలో సందియముండదు. స్త్రీలకైన గీర్వాణవిద్యాభ్యాసముఁ జేయించిన గీర్వాణము సదా నిలిచియుండుటయేగాక వనిత లభివృద్ధి జెందుదురనుట కతిశయోక్తి కాదు. పైని చెప్పఁబడ్డ విషయము లన్నియు నభ్యసించుటకు మాతృభాషయు, దేవభాషయు జాలినంత కలిగియుండ యువిదలకు తదితర విద్యలేటికో తెలియకున్నది. చెలిమి బాగులేక చేడియలకుఁ గొన్ని చెనుగు లల

వడుట సహజము. సత్సహవాసమునకై సంరక్షకులు బూనుకొనుట సమంజసము.

ఇన్నిటికి ముఖ్యముగా "సర్వస్యగాత్రస్యశిరః ప్రధానం" అను నార్యోక్తిరీతి విద్య గఱపువారివిషయమై మునుముందు శ్రద్ధవహించియుండుట ప్రధానాంశము. స్త్రీలకు విద్యనేర్పుటకు స్త్రీలే యుపాధ్యాయినులుగా నుండవలయును కాని పురుషులుండుట చెల్లను. సద్వర్తనగల యుపాధ్యాయినులు లభింపకున్న వయోవృద్ధులగు పురుషులుపాధ్యాయులుగానుండిన నుండవచ్చును. అంతియకాని వారాంగనలతోను, దుశ్శీలయని పేరుమోసిన కాంతలతో నెంతమాత్రము విద్య గఱపింపకూడదని హెచ్చరించుచు విపులముగా మరియొకపర్యాయ మీవిషయమై విన్నవించుకొనుట కిపుడింతటితో విరమించెదము.

## శిశులాలనము

గీ॥ దైవముఖపద్మ దర్శనో * త్సవముగల్గు
భాగ్యమింక నాకు లేదని * వగచుచుంటి
వా! భువినికష్టసుఖములు * ప్రాప్తి ననుభ
వింపకను నేనితరమగు! * పుత్త్రి! యనుచు
నవ్వుచుంటివ! బ్రహ్మమా * నందమందె
యుండుటను నవ్వుచును నేడ్చు * చుందువీవు
నిదురయందున; నాకట్టి * నిదురరాదు
ముద్దుబాలక! నాతండ్రి * బుద్ధిశాలి!
నిదురపోవయ్య! మాయన్న * నిదురబొమ్మ ॥శర్మ॥

# సతీహితము.

ఇందిర:— సుగుణా! నీవు వచ్చువరకు నేపడిన పరితాపమున కంతములేదుసుమా! మా భోజనకృత్యములు ముగిసినప్పటినుండియు నీకొఱకై వేచి ఎట శబ్దము చెవులంబడినను ఎట కవాటధ్వని వినిపించినను ఎటపదములచప్పుడైనను నీవేమోయని తలంచి చూచుచుంటినిగాని ఎప్పటికినిజాడయె బొడకట్టినదిగాదు తుదకు మాదాసినంపితిని. అదిగట్టిగ మీవారందఱియెదుట చెప్పలేదుగదా! అటులచేయవలదని యెంతయోజెప్పి పంపితిని. ఆహా! నెచ్చెలీ! స్నేహమున నెంతమహిమయున్నది.

సుగుణ:— ఇందిరా! నిన్ననీతో పెందలకడ వత్తునని చెప్పియుంటిని గదా! రావలెనని యెంత ప్రయత్నించినను సాగనందుల కెంతయో విచారించుచుంటిని. మా యాఁడుబిడ్డలు పువ్వులుదెప్పించుకొని కట్టుమనిరి. చేతనయినపని కాదనుట యెట్లు? అందుల కింతసేపుపట్టినది. కాని యొకగంట కూర్చొనుట కభ్యంతరములేదు. సాయంకృత్యములనెల్ల ముగించుకొనియేవచ్చితిని. చెలీ! మీదాసీది తెలివైనదిసుమా! నాకగుపడుటతప్ప యేమియు చెప్పలేదు. దానియాగమన కార్యము నేనుగ్రహించి పిలవచ్చితివే యని యడిగితినిగాని అది తెల్లకన్నవ్వి వెడలిపోయెను.

ఇందిర:— అన్నటుల, చెప్పమఱచితిని. సుగుణా! హేమ పృథక్సత్త్వములగు పత్రముమూలమున నెవల నడిపినదిసుమా! పాప

మా యభాగ్యుల దుఃఖమేమిచెప్పుదును. తలచిన నాకుఁ గూడ విచారముగల్గుచున్నది. హా! ఎంతటి దుష్టచిత్తులైనను కొంతుడేని సుగుణాస్పదుఁడైన నిట్లుజరుగదు. ఇద్దరు కఠినాత్ములగుటయే దీనికిఁ గారణము.

సుగుణ:— కాంతుఁడేమిచేయును. ఇట్టి కఠినాత్మునుఁ బెట్టుకొనుటచే గత్యంతరములేక కాంత చిత్తవృత్తిననుసరించి పరివర్తింపకున్నఁ బ్రపంచమునఁ బ్రమాణముచెప్పుట కష్టము. అదియుంగాక కామాంధత కాస్థానమగు కామినీమాయఁ జిక్కి కనుఁగానక నపరదేవతాస్వరూపులును, బూజనీయులు నగు జననీజనకుల విప్రాయముగను; నెత్తురు పొత్తుఁగాఁ బెరిగిన సోదరాదిబంధువుల పాటకజనములరీతిని దలఁచి కాంతయే కైవల్యసాధనంబుగఁ దలపోసి యామె యాజ్ఞయగునేని నెట్టి కట్టడికృత్యములకైన నొడిఁగట్టు అజ్ఞాన యౌవన మదాంధులెందరొకలెక్కయా!

ఇందిర:— సోదరీ! నీవుచెప్పితివేగాని అట్టివారలుందురని నేనమ్మఁజాలను.

సుగుణ:— ఇందిరా! లోకానుభవంబు తక్కువగుటచే నట్లనుచుంటివి గాని తెలిసిన నట్లనవు. విశ్వామిత్రాది మహర్షులే స్త్రీమాయకు వశ్యులగుటంజేసియేకదా తమతపోమహిమనుఁగోల్పోయిరి. వారు విజ్ఞానసత్త్వములుగుటచే మగుడ నజ్ఞానాంధకారమగు కామినీమాయకు వశులుగాక జ్ఞాన ప్రకాశ

ముఖ్యఁ దేజరిల్లి మోహాన్వితులై విలసిల్లిరిగాని ఈ పాపపూరితకాలంబున నజ్ఞానాది దుర్గుణగణపూరితులగు మానవులకది యెట్లు పొసఁగఁ గలదు. ఈ కాలంబునను విజ్ఞానపూరిత సద్గుణాశ్రయులగు మహానుభావులు లేరని చెప్పను. నూటికి పదిమందియైన నుండుట అత్యాశ్చర్యజనకమని భావింపుము. చెలీ ! జననీ జనక భ్రాతృ బాంధవులఁ జేకొననేల ! తమ గర్భజనితులనుఁ గూడ కాంతా మోహంబుననో, ధన దురాశా వేశంబుననో, హతజీవులుగనో లేక తత్ప్రవృత్తకృత్యబాధితులుగనో జేయసంకల్పించు మహానుభావులుగలరని నమ్ముము.

ఇందిర:— సుగుణా ! ఎంతవిరుద్ధముగా పల్కితివి ఎంత దూరప్రదేశమున కరిగినను, ఎన్నివిధముల జంతువులలో జేరినను, తమ లేగలఁగనుగొను పశుమోహము; ఏదైననొక్కింత పదార్థముగనిన తనపిల్లలకై మక్కువముక్కునఁ జేర్చుకొని యినుడెంచు విహంగజాతుల వాత్సల్యము; ఇంచుక బంచదార గాంచిన నొక పండచీమలఁ బ్రోవుసేయు కీటకప్రేమము మొదలగు ప్రేమాసూచకములు పశు పక్షి కీటకాదియల్పజీవులకుండు నైజప్రేమ, జ్ఞానపూరితులగు మానవులకుండదన్న నెట్లు నమ్మవచ్చును ?

సుగుణ:— ఇందిరా ! విహంగంబులలో నెన్ని దేశంబులు సంచరించుచున్నను తనగ్రుడ్లను మరచు కోయిలను జేకొనవేల ?

(సశేషము.)

# అనసూయ.

పూర్వకాలమున సప్తఋషులలో నొక్కఁడగు నత్రిమహాముని ఘోరతపంబాచరించి, యాశ్రమము లన్నింట గృహస్థాశ్రమమే మేలనితలంచి యనసూయ యను కన్యకను వివాహమాడెను. ఆ యనసూయయు, బతిని దైవంబుగ భావించి మనోవాక్కాయ కర్మంబులఁ బతిని హృదయారవిందంబునఁ బాదుకొలిపి పూజింపుచు నత్రిని మిగుల సంతోషపఱచు చుండెను. దీనివలన పాతివ్రత్య ప్రభావంబున, మోక్షమును గలుగునో యట్టి పరమ రహస్యము లెల్ల మగనిచే నెఱింగెను. భగవంతుం డాత్మారాముండనియు, నాత్మ తనలో జీవాత్మను గల్పించుకొని యుండుననియు, బరమాత్మ తనయందాసే యెప్పుడును మహానందమున నుండుననియు, కాంతామణుల కుఁబతులే యాత్మారాముల వంటివారనియు నామె యరసి, పతినిఁబరమాత్మ స్వరూపంబుగఁదలంచి సేవింపుచుండెను.

అనసూయ పతివ్రతలయందెల్ల మేటియని దిగంత విఖ్యాతి నందెను. ఇయ్యది బ్రహ్మ విష్ణు మహేశ్వరు లెఱింగి యా సాధ్వీమణి పాతివ్రత్యమును బరీక్షసేయఁదలంచి వారాయత్రిమహాముని యాశ్రమంబునకు వచ్చిరి. అత్రిమహాముని యా మువ్వురుమూర్తులను నర్ఘ్యపాద్యాది విధులం బూజించి కుశలంబడిగి నాటికిందనయింట భుజింపుడనికోఱ వారు సమ్మతించి యుండిరి. అనసూయ పతియాజ్ఞనుఁబూని, త్రిమూర్తులును తమగృహంబున కరుదెంచిరి కదా! యని తలంచి నిమేషకాలములో షడ్రసోపేతమగు భోజనమును నాయత్తపఱచి భర్తకెఱింగించెను. అత్రియుఁద్రిమూర్తులును భోజనమునకుఁగూర్చుండియుండు సమయమునఁద్రిమూర్తు లత్రినిఁజూచి "మునీంద్రా! నీభార్య వివస్త్రయై వడ్డించినఁగాని, మేము భుజింప" మనివచింపఁగా, మునీంద్రుండనసూయతోడ నట్లుచేయుమని యాజ్ఞాపించెను. పతియాజ్ఞననుసరించి, యామె వివస్త్రయై పళ్లెంబున భోజనపదార్థంబులఁ బెట్టుకొనివచ్చుసరికి, మువ్వురుమూర్తులు చిన్నబిడ్డలయి యేడువసాగిరి. అత్రియదిచూచి యద్భుతమందుచుండఁగా నామె "ప్రాణేశ్వరా! వీరు మువ్వురును నాకు మానభంగ మొనర్చి నాచిత్తమును బరీక్షసేయదలంచి వచ్చినారు. కపటాంతఃకరణులయ్యు

నన్ను వంచింపఁదలంచి వచ్చినవారగుటచేత వీరిట్లయిరి." అని చెప్పి యా త్రి
మూర్తులను నన్ను మఱఁగుడిపి, వేరువేరుగ జోలలంగల్పించి యందుఁబరుండబెట్టి
నిద్రబుచ్చెను.

తమభర్తలు గృహంబులకింకను రాలేదని లక్ష్మీ పార్వతీ సరస్వతులు
లోకసంచారిఁ గూడి విచారించి, యత్రిమహాముని యాశ్రమంబునకుఁ బోవు
టయెఱింగినవారై, అనసూయాదేవి పాతివ్రత్యమహిమంబున నేమైరో
కోయని తలంచుచుఁ దిన్నఁగ నత్రిమహాముని యాశ్రమంబున కరుదెంచిరి.
అనసూయ వీరిం గాంచి నమస్కరించి సమస్తవిధంబులఁ బూజించి, యుచి
తాసనాసీనలుగఁ జేసి, "తల్లులారా! మీదర్శన భాగ్యంబున నా పాపంబు
లఁబాసితిని. నాజన్మము ధన్యతఁ జెందినది. మా యాశ్రమము పుణ్యక్షేత్రమ
యినది," అని పలికి వెండియు "మీరిట్లరుదెంచుటకుఁ గారణంబేమని" య
డిగెను. అంత వారు మునిపత్నిం గాంచి "తల్లీ! నీపాతివ్రత్య మహిమాతిశ
యంబులను, నీగుణవిశేషంబులను, మేము వర్ణింపఁజాలము. మాకోర్కులు ఫలిం
చుటం జేసి మేము నిన్నుఁ జూడగంటిమి. మాభర్తలు మీ యాశ్రమంబున కరు
దెంచిరి. కృపాంతరంగవై వారివర్తమానం బెఱిఁగింపుము" అనిరి. అనసూయ
"తల్లులారా! మీ పతులు నన్ను వంచింపదలచి, యిచ్చట [illegible]
చిన్నబిడ్డలయిరి. అంత నేను వారిని భుజింపఁజేసి జోలలం బండబెట్టితిని. అరు
గో నిద్రించుచున్నా"రని చెప్పి బాలకులఁ జూపెను. అది చూచి, ముగ్గురు
మూర్తుల సతులును ననసూయతో "అమ్మా! నీమహాత్మ్యముఁ దెలియక మాభ
ర్తలు నీయెడల నపరాధముఁ జేసినారు. అజ్ఞానినిక్షమించి మాభర్తలను మాకు
దయసేయుము." అని కోర నా యనసూయ, వారిం జూచి "అదుగో, యెవరి
భర్తలను వారు దీసికొని పొండని" చెప్పెను. వారు మునిభార్యం దిలకించి
"అమ్మా యీ శిశువులం దీసుకొనిపోయి మేమేమి సేయుదుము. నీవు కృపాశా
లివై వీరప్పటివలె నుండునట్లనుగ్రహింపు" మని వేడగా ననసూయ వీరి నియ
థాప్రకారముగ నొనర్చెను. అంతఁ ద్రిమూర్తులు ముగ్గురును ననసూయ విలో
కించి యనేకభంగుల వినుతించి "తల్లీ! మేము ముగ్గురమును నీకుఁ బుత్రు

ళ్ళు జన్మించునని" చెప్పి పతులతో తమతమ నెలవులకరిగిరి అనసూయా గర్భంబునందు బ్రహ్మ చంద్రుఁడుగను, విష్ణుఁడు దత్తాత్రేయుఁడుగను, హరుఁడు దూర్వాసుఁడుగను పుట్టిరి.

తే॥గీ॥ ఒకఁడుసృష్టియొనర్చు, వే * రొకఁడులయము
జేయు, వేరొక్కరుండు ర * క్షింపుచుండు
నట్టివారిని మహిమచే * నాటపాపఁ
జేసె; ననసూయ, వినుతింపఁ * జెల్లదొక్క. ॥

వేముల చంద్రమతి.

---:0:---

# జనార్ధనుఁడు.

క్రీ॥ శ॥ 1582. వ సం॥ ఏప్రెల్ నెలలో నొకానొక నాటి ప్రాతఃకాలమున నొకవృద్ధుఁడొంటరిగ పాదచారియై ఢిల్లీనగరమును బ్రవేశించుచుండెను. తెల్లవారు నప్పటికి నగరమును సమీపించి చేరువనున్న యొకకొలనునస్నానమాచరించి మైనిండ విభూతిఁబూసుకొని మూటయందున్న పొడిబట్టలను ధరించి, రెండు మూడు రుద్రాక్షమాలలచే కంఠమును నలంకరించుకొనెను. తెల్లని విభూతియు, నొసటను బెట్టుకొనిన రూకయంతటి కుంకుమబొట్టును అతడు కేవలము కైలాసవాసుని యంశాసంభవుఁడని చూపరులకుఁదోపఁ జేయుచుండెను. తొటిచర్మముల పొత్తిమును చంకనిడుకొని మడతగాచేసిన తడియంగవస్త్రమును భుజముపైవేసికొని, చేతదండముఁగైకొని నగరములోనికిఁ బోఁజొచ్చెను.

అతఁడొక భట్రాజు. ప్రాయమరువది వత్సరములను మించియుండును. విగ్రహమించుక పొట్టిగ శల్యావశిష్టముగ నుండెను. ఆతనిమూర్ధము, అవయవములన్నిటిపై నాధిపత్యము వహించినటుల. నించుక పెద్దదై యొకగుమ్మడిపండంత యుండెను. గోగునారఁబోలె నించుకధవళమై, గోష్పాదమంత జుట్టు

దానికంటించినట్లుండెను. చీపికళ్లు, బొజ్జముక్కు, తట్టచెవులు, దట్టపుఁ బెదవులు, నానపగింజలఁబోలు దంతములు, కఱ్ఱలవలెనున్న కాళ్లు చేతులు ను ఆవిగ్రహమున కెంతయో వన్నెఁదెచ్చుచుండెను. శరీరచ్ఛాయ నేరడి పండుకంటె నించుక మనోహరముగ నుండినందున, నాతఁడు ధరించిన, ధవళ వస్త్రములు, మరింత కాంతివంతములయ్యెను.

ఢిల్లీనగరవాసు లెంతటి యదృష్టవంతులో కాని యాదినమాతనిఁజూచినవారిలో నొకరును పూర్ణానందము నొందనివాఁడు లేఁడయ్యెను

ఆకాలమున ఢిల్లీసార్వభౌముఁడగు నక్బరుపాదుషా, హిందూరాజ్యలక్ష్మిని తనయంకభాగమున నిడికొని, యేకఛత్రాధిపత్యమున బాలించుచుండెను. సచివులు, సామంతులు, సేనానులు, పండితులు, గాయకులు రాయబారులు, మున్నగు మహామహులచే, సభాస్థానమలరారుచుండ, వందిమాగధులు కైవారంబుసలుప, రాజ్యాంగతంత్రాలోచనానిమగ్నుఁడై యక్బరుపాదుషా కొలువుదీర్చియుండెను. అట్టితరి పాంథుఁ డొకఁడు కోటను సమీపించి, ద్వారపాలకుల లక్షింపక, లోనికిబోవుచుండ, వారాతనినాపి "అరే! అరే! నీవీకోత్తమనిషిలాగ కనపడ్తుంది. లోపల మొగల్ పాదుషా దర్బార్ చెలాయిస్తున్నార్. నీకీలోపల్కి వదల్తాము, మాకీసర్కార్ హుకుంలేదు, ఎవళ్ళింటో, జల్దీ! పాంథుఁడు—హుకుంగికుం నాకేమీ తెలియదు. పండితుఁడనగు నన్నిట్లు నిరాకరించి యవమానపఱచినందులకు, పాదుషాగారితో మనవిచేసుకొని మీకుదగిన శాస్తిచేయింపనియెడల నన్ను జనార్దనుఁడని బిలువవద్దని కోపోద్దీపితుఁడై మరలి పడిగబోవుచుండ పహారావాఁ డాతనికడకు పఱుగు పఱుగున నేతెంచి "మహారాజ్! మహారాజ్! తెలాక్క సేసాన్, నాదీతప్పు మర్చిపోండి. మీపుణ్యంబాగుంది. లోపల్కిపోండి. నాకీ గంపెడు బచ్చాలున్నారు, యేమిగడ్బడ్ సెయ్యకండి. చెలో! బాబూ! చెలో! అని, వేడుకొనెను.

జనార్దనుఁడట్లు ఫారావానినిగడచి, దర్బారుఁబ్రవేశించి పండితులకై నియమింపఁబడిన యొక యాసనమున నాసీనుఁడయ్యెను. కొంతతడవట్లు దర్బారుజరిగినపిమ్మట నక్బరు పాదుషా యీ నూతనపురుషునిఁ దిలకించి,

యుండుటకు నాశ్చర్యమొంది „అయ్యా! మీరెవరు! మీజన్మదినమెద్ది! మీ దేయూరు" అని ప్రశ్నించెను. జనార్ధనుడు- నేనొకమనుష్యుడను. ఈలోకమున నన్ను బుట్టింపవలెనని దైవ మెప్పుడు దలంచెనో యాదినముననే జననమొందితిని. కావున నీప్రపంచమే నా దేశము. ఆ యుత్తరవునకు పాదుషా యపరిమితానం దాశ్చర్యములనొంది, యాస్థానపండితుడగు వీరబలుని, బిలచి ఇంకను కొన్ని ప్రశ్నలనాతనికివేయ నియమించెను. అంత నాతడు జనార్ధనుని విలోకించి „అయ్యా తమ నామధేయమెద్ది?

జ:— నా నామధేయము జనార్ధనుడందురు-

వీ:— మీకు మాతాపితృలును, సోదరులును గలరా? వలేరు

జ:— నాకు, తల్లితండ్రి తోబుట్టువులును గలరు, కాని వారిప్పుడీలోకము

వీ:— మృతినొందిరా? అటులయినయెడ వారున్నట్లెట్లుజెప్పెదరు?

జ:— నేనర్ధరాత్రమున, నెవరికిని దెలియకుండగ గృహము వీడినందున నప్పటికి వారందఱును మైమఱచి నిదురింపుటచే నీలోకమున తెలివిదప్పి మృతినొందినట్లు పడియుండిరి. మృత్యువునకును నిద్రకును భేదమంతగలేదు గావుననిరుపదములకు నొకేయర్థము వహించును-

వీ:— మీరు పండితులవలె గనపడుచున్నారు, నాకుఁగొన్ని సందేహములున్నవి గావున నవి తమవలన నివృత్తిఁజేసికొన నెంచుచున్నాను.

జ:— అవశ్యమట్లేకానిండు.

వీ:— ఈప్రపంచమున నెద్దిత్వరగా బోవును?

జ:— మనస్సు.

వీ:— ఎన్నటికిని నిండని యగాధమెద్ది?

జ:— లుబ్ధుని వాంఛలు?

వీ:— యౌవనమున నెద్దానిఁద్యజింపవలెను?

జ:— అవిధేయత

వీ:— వృద్ధత్వమున నెద్ది ఛేదింపవలెను?

జ:— మోహము

ప్ర:— వణిజులకు వ్యవహారమునం దెద్ది సహాయ మొనర్చును ?

జ:— అసత్యము.

ప్ర:— సంసారమున నెవ్వి కష్టతమములు ?

జ:— గయ్యాళియైన భార్య, దుష్టసేవకుడు.

పాదుషా యాతని మేధాశక్తికి కచ్చెరువొంది "నీకువలయునది కోరుకొమ్ము? తప్పక నిచ్చెద" ననెను. [కావున నేను కోరను.

జ:— నేవలయునది మీయాధీనమున లేదు గాన మీరదెట్లొసంగ గలరు.

పా:— నా యాధీనమున లేని యవస్తువెద్ది ?

జ:— సౌఖ్యము. అద్దానిని, భూపతులైనను మాబోటి సామాన్యులకంటె నెక్కుడుగ బొందలేరుగదా ?

పా.— ఏమి! హిందూరాజ్యరమాకాంతను చెట్టబట్టి సువర్ణవిరాజితమైనని ర్మితమై యున్నత రత్నసింహాసనము నధిష్ఠించియున్న నాకు సౌఖ్యము లేదందువా?

జ:— ఈయున్నతాసనమున గూర్చుండినంతనే, సౌఖ్యము గూరినయెడ నేను మీసింహాసనముకంటె నెక్కువ యెత్తుగల కొబ్బరిచెట్టు నెక్కి కూర్చొని యుందును. కాని యాసనమున్నతమైన కొలదిని, యటనుండి క్రిందపడుదు నను భయము మెండుగ నుండునుగదా ?

పా:— నా కెట్టి బుద్ధికౌశల సామర్థ్యత లేకున్నయెడ, కోట్లకొలది ప్రజలెట్లు నాయాజ్ఞకు లోబడియుండిరో యాలోచితివా ? నభోమండలమున భానుడెట్లు తేజస్సునం బ్రకాశించునో అట్లే నేనును ఈసభాస్థలిని, యశఃకాంతిచే విరాజిల్లుచుందును.

మీరు సూర్యునివలెనే ప్రకాశించుచున్నయెడ నీ యక్బరు నా కెన్ని గ్రహణములు పట్టినవో చెప్పగలరా ? దెల్పుము.

పా:— నీప్రశ్న నాకేమియు నర్థమగుటలేదు. సూర్యుల సాధారణముగా

జ:— మీచెంతనున్న వీరెల్లరును, మీ కెట్టికార్యము నొనర్చినను, అదిమంచిదనియే బొగడుచుందురు, అందున, యుక్తాయుక్తములను తెలిసికొని చరింపకుండున, ప్రజలెట్టికార్యములకు సంతసింతురనియే మీ యనుమానము. [సశేషం]

# జననీహితబోధ!



ముద్దుల మాటలంగట్టి నను * మోహాన !
కృష్ణ! ఇదేలగోపికల్
ముద్దుము నీ కుచేష్టలను * బాలక ప్ర
రు విన్న విలసుచుగా
నొద్దిక విహార వస్తు రయ * యో! యింక
నెట్లు భరింతునయ్య నీ
పెద్దల కీర్తి కిం దగు వి * వేకమునన్,
చదియింపు నందనా
రమ్మని బిల్వగారు నిను * రచ్చకునీడ్వరు,
న్యాయమయ్య! నా
రెమ్మెయి లోకసాగరము * నీదగలాడు
వచింపుమయ్య! లో
కమ్ములనేని దుర్యశము * గాంచకుమయ్య!
యశోదకిడ్డనో
యమ్మక చెల్ల! సర్వసుగు * ణాకరుడన్న
గదయ్య కీర్తి! కృ
ష్ణమ్మ! ఎటెంగి వర్తిలుము * జ్ఞానము వచ్చె
గదయ్య నందనా

శ్రీ లలు నీశిశుత్వమున * లేములు చూడఁగలేదా ! క్షేమతో
లాలనఁ జేయలేదా ! యభి * లాషను మాన్పిడలేదా ! యిప్పుడో
బాలుఁడవైతి, వింకన గుఁ * బాటుగ చిన్నతనంపుఁ జేష్టలన్
పోలఁగ జేసినన్, గనుక * బుద్ధిగనుండ గదయ్య ! నందనా

ధ రణికి నెల్ల ముద్దగునె * తల్లికి ముద్దులబిడ్డగాని, యొ
ల్లరునిఁ జూచి వర్తనము * లన్ సరిజేసుకొనంగ నేర్పవో
వరగుణసాంద్ర ! నీవలన * వమ్మును కీర్త్యపకీర్తులెల్ల
కరణిఁగఁ దండ్రికంటె నధి * కాంచిత కీర్తిని గాంచు నందనా

రా రకుమార ! నాతనయ ! * రా ! నవమన్మథ ! మోహనాంగ ! నా
నేరుపు బుద్ధులెల్ల విని, * నేరిచి పోడిమిగల్గి, కీర్తికిన్
చేరువఁగా మెలంగుము ; సు * శీలము సర్వజనైక వశ్యమో
నీరజనేత్ర ! కృష్ణ ! నవ * నీత మొసంగెద రమ్మ ! నందనా.

## సమస్యాపూర్తి.

1. గీ॥ ముష్వాగను సత్యభామ తా * ముసుఁగు వెట్టి
గువ్వకరిగొని శయనింప * నవ్వి, చేత
బువ్వలర నేగి కృష్ణుండు * బుజ్జగించి,
అవ్వహానుమనంగ నా * రాము నేచె.

2. గీ॥ ముష్వానొకదాని బాలురు * మోదమునను
గువ్వమెడఁగట్టి పిదప ము * ద్దూనను నగుచు
బువ్వటుంచును నొకపెద్ద * గవ్వగట్టి,
అవ్వఁజేసిరి దానిని * ఆలబువ్వ

ప్రత్తి వేంకటరత్నము.

—— 0 ——

# సరళ.

## మొదటి ప్రకరణము.

శా॥ ఏ హూపంబున వీని గెల్తు నిట మీఁ • దే వేల్పుఁ జింతింతు నె
వ్వారిం జీకుదు నెవ్వరడ్డమిక ని • వ్వారిప్రచారోత్తముల్
వారింపందగువారలెవ్వ రఖిల • వ్యాపార పారాయణుల్
తేరే(మొక్కై రదిక్కుమాలిన మొఱా • లింపం బ్రపుణ్యాత్మకుల్
(భాగవతము)

“క్షట్టా! నాయట్టి నికృష్ట యీ ధరాతలంబున నెందైనం
గలదా? ఎంత శాంతివహించియున్నను, ఎంత నేర్పుమెయి సేవ
లొనర్చినను, ఎంత పాదాక్రాంతనైనను, ఆతల్లికి నాపై నను
రాగ మంకురించుట సున్న. నే నామెయనురాగము నాశించుట
లేదుగాని ఆమహాజనని నిర్భాగ్యనగు నన్నిట్లుండనీక నాపై
లేనిపోని స్వకల్పితానృతాపవాదంబుల నాజనకునకు నమ్మఁజె
ప్పి నిత్యము నన్నాతని కోపాగ్నిపాలు చేయుచున్నది. ఏమి
చేయుదును. ఎన్ని దుర్భాషలాడినను దుఃఖించుటకైన నీ మంద
భాగ్యకు స్వాతంత్ర్యయము లేదుగదా! వత్సరంబున కొకనాడై
న మాయవ్వ తీసికొనిపోయి యాదరించుచుండెడిది. నా గ్రహ
చారఫల మపరిమితముగ నుండుటచే కాఁబోలు నా మెక
దివికేగినది. అమ్మా! ఇట్లేల నన్ననాథం జేసిపోతివి.” ఇట్లను
కొనుచు బాలికామణి యొకర్తు మల్లికాలతానికుంజంబు చెంత
నిలువంబడి భాష్పపూరితనేత్రయై కొన్ని మల్లియాకులను మెల్ల
నముక్కలుసేయుచుండెను.

ఆసుందరి యౌవనాంకురితయై సహజ సౌందర్యలావణ్యములచే జగన్మోహినీ స్వరూపిణియై విరాజిల్లుచుండెను. సువర్ణకాంతిం దిరస్కరించు మైచాయయు, పూర్ణిమాశశాంకుం గేలిసేయు వదనారవిందంబును, చంచరీకసంచయంబులం దోలంజాలి నొక్కులుగలిగి యుంగరంబులంబోలు కుటిల కుంతలంబులును, ఆమె యసాధారణ సౌందర్యపటిమను వెలిపఱచుచుండెను.

ఆ బాల పదునాఱుసంవత్సరముల ముగ్ధ. ఆకుమారి గులాబీరంగుచీరెయు నిష్కల్మష హృదయంబునుంబోలు తెల్లని రవికెయు ధరించియుండెను. ఆమెగళంబున నానుపేటలు, కరంబుల బంగారుమురుగులు, కర్ణంబుల తెల్లరాలవముద్దులును దప్ప వేఱు భూషణములేమియు లేవు. ఆసుకుమారి చేలాంచలంబున బాష్పకణంబుల నొత్తుకొనుచు ఫాలభాగంబున నాట్యమాడు ముంగురులం గరాంగుళంబులం ద్రోలించుచు పికస్వనంబుం దిరస్కరించు కలనాదంబునం బైవిధంబునం బలుకుచుండెను.

ఈ యువతి [illegible]. ఆ మహామహుఁడు లుబ్ధాగ్రేసరుల కగ్రసేనాధిపతియై విజ్ఞానశూన్యుఁడై యవివేకమూఢాగ్రణియై హత్యకైన వెనుదీయని దుర్గుణాలవాలుఁడై దుర్మార్గులకు మార్గదర్శకుఁడై నెగడుచుండెను. ఆకుటిలునకు ద్వితీయవివాహము. ఆసతి యన్నిగుణమ్ముల నాతనికన్న మిన్నయై నాథుని దుష్కార్యములు నిరోధింపుచుఁ గొనసాగుచుండెను. ఆకాంత తనపతి నొక్కొక్కతఱి హితమునకన్న

నల్పునిగను, సేవకునికన్న మూఢునిగను, తలంచి యతని కారం
బునట్లుగ నర్ధనారీశ్వరన్యాయమును మగని కాజ్ఞాశిక్షల నొసం
గుటయందునిల్పి నవనాగరికత వెల్లడించుచుండెను.

మనకు పరిచితయగు నాముగ్ధబాలిక యీమన్మనోత్త
ముని ప్రథమభార్యాత్మజ. ఈ యుపవనమా న్యాయమూ
ర్తి సౌధమునంటియేయుండె. సుందరతరు లతాగుల్మ పల్లవస
మూహమ్ములచేతను, మామిడి, పనస, కదళీ, నారింజ మొదలగు
ఫలవృక్షరాజ సముదాయముతోడను, మల్లె, మొల్ల, గులాబి,
సంపెంగ, సన్నజాజి మొదలగు మనోహర పుష్పసంతతులతో
డను, అతిరమణీయంబై మిగుల నాహ్లాదకరంబై యలరారుచుం
డెను. ఆయారామమునం దచ్చటచ్చట పాలగచ్చుతో గట్టఁ
బడిన తిన్నెలు, నల్లనిసిమెంటుతోఁ జేయఁబడిన సోపానములు
నుగలవు. సోపానంబులపైఁ బలువిధపు రంగులతోఁ జెన్నారు
నొకవిధమగు లతసుమగుచ్ఛంబులతోఁ బ్రాకుచుండెను. పుష్ప
సంతతులన్నియు విరివిగ వికసించి పరిమళసౌగంధ్యమును నలుదె
సల వెదఁజల్లుచుండెను. సౌధంబునకును, ఆరామంబునకును
మహేశ్వరరావుగారికి పదివేలరూప్యంబులకుఁ దక్కువకాని ధన
మువ్యయమయ్యెను. పాపమాతఁడేమి చేయగలఁడు. భార్యాశి
రోమణి యాజ్ఞాబద్ధుండై తనకయిష్టమయినను, ఇంతధనము
వెచ్చింపకతీరినదికాదు. ఆమహాశయుని కిష్టములేనికార్యమే
యాతనిచేఁ జేయించి ఆయువతి తనప్రజ్ఞను బయల్పఱపఁగలిగె

ను. ఇంకొకటి. తన సవతికూఁతురఁగునీ బాలికను తోఁటనూడ్చుట మొక్కలకు నీరుఁబోయుట మొదలగుపనుల నేర్పఱచెను. ఆబాలిక యట్లామల్లెపొదచెంతఁజేరి పదునైదు నిముసమ్ములవఱకు చెక్కిళ్లను, నీలమ్ములఁబోలు భాష్పకణాళిచేఁ దడుపుచు కొంతవడికి చింతాసాగరమునుండి తెప్పిరిలి కన్నీటిని వారించి చెఱంగుచే వదనసరోజముం దుడుచుకొని నింగిపైఁ జూపులఁ జఱపి "కట్టా! నిష్ప్రయోజనచింతచే నాకర్తవ్యమును మఱచితిని. శోకాతిరేకంబున నొడలెఱుంగక యీ లతాకోమలపల్లవంబుఁజెఱచితిని"యని తలంచుచు నామృగరాజమధ్య మెల్లనవంగి త్రుంచివైచిన యాకుమొక్కల నన్నిటినెత్తి లతామధ్యంబునం బొఱవైచి మల్లికాకుసుమంబులం దనయసదృశకరాంగుళీనఖంబులంగోసి యొడి నలంకరింపుచు దిశలఁబరికింప శకుంతసంతానమ్ముల కలకలారావంబును, అపరశిఖరికడ కేగుచుండు ప్రభాకరుని తేజోవిహీనతయు, మలయానిలుని సుగంధప్రచారంబును, పికముల పంచమస్వరంబును, చిలుకల కలరవంబును మొదలగు సంధ్యారాగ సమయ సమ్మోదంబు లా మందభాగ్యురాలి హృదయంబును మరల వ్యాకులపఱచెను. నేత్రములనుండి మరల భాష్పాంబువులు జారెను. ఇదివరకే దుఃఖాతిరేకమ్మున నెఱ్ఱవారియున్న యక్కమలానన నేత్రయుగ్మము మరింత కెంపారెను. కరంబుచేఁ గన్నీటిందొలగించి" ప్రభాకరా! నీవుగూడ నాపై నింతచలమూని అపరాద్రిం జేరుచుంటివా ? అయ్యో!

నే నొనర్పవలసిన పను లెన్నియో గలవు. ఈ ప్రసూనములం ద్వరితగతిం గోసికొని రమ్మని యామె యాజ్ఞయిడె. ఇంకను చేయు పుష్పములనైనఁ గోయఁజాలనైతిని. అప్పుడే సాయంసమయము వచ్చుచున్నది. నాచిన్నసోదరుని నేఁడలంకరించును కొంబోలు" నని పలుకుచు తద్దైక దీక్షతో నిజకరమ్ముల నా మల్లికా గుచ్ఛంబులఁ గోయుచుండెను. ఆ సమయమున సకల సద్గుణ సౌందర్యాదుల నెల్ల నొక్కటిగాఁ గూర్చి తమ్మిచూలి యా శృంగారగాత్రినిఁ జేసెనోయన నా ముద్దుగుమ్మ కన్పట్టుచుండెను. ఇంతలో దవ్వున సరళా! సరళా! అను పిలుపు వినవచ్చెను. ఆనాదము వినినంతనె యాబాలిక చకిత హరిణేక్షణయై ముంగురుల సవరించుకొని వదన మొకపరి చేలాంచలమునం దుడుచుకొని అత్యంతాతురమున మొగ్గలఁగోయుచుండెను. ఇంతలో నొకయువతి తటాలునవచ్చి యాబాలికకడ నిలచెను.

యువతి:— ఇంతకాల మిచట నేమిచేయు చుంటివే? సరళా! నిద్రించు చుంటివా?

సరళ:— లేదమ్మా! పూలఁ గోయుచున్నాను.

యువతి:— ఏమీ! పూలఁ గోయుటకే ఇంతకాలము పట్టెనుగా? ఏమి విపరీతము! ఈదిన ముదయముననే చెప్పితినిగదా! శశికిఁ బూలజడ వేయవలయునని, అందులకా ఈ యాలస్యము. అయిన నింత పొగరుఁబోఁతుతనము కూడదు. నిజము చెప్పుము. ఏమి చేయుచుంటివి?

సరళ:— ఏమియును లేదు. మల్లెలతను మొగ్గ తక్కువగా నున్నదని యాకులఁ దూసితిని. చూడుము వెయ్యి మొగ్గలకు పైగాఁగోసితిని.

వెంటనే యాయువతి బాల చెంతికరిగి యొడినున్న ప్రసూనంబులం గాంచి తీవ్రకోపావేశయై యాబాల వదనమున చూడ్కులునిల్పి, "ఏమీ! ఇవి వెయ్యిపువ్వులుగా? పిశాచీ! నీ నెత్తినిఁగొట్టుకొను" మని యామొగ్గలఁ గరంబున నెత్తి, శిరంబున బోసి "ముద్దా! ఎద్దువలె భుజించుట కుంటివిగాని మఱెందులకుం గొఱగావు. నాముద్దులపుత్తునకీదినంబున నలంకరింతు నని పూవులఁ దెమ్మన సుఖముగాఁ గాలయాపనం బొనర్చుచు నెల్లయునకు నాబాలునకీదినంబునఁ బువ్వులులేకుండఁ జేయవలెననియే కదా! సిగ్గుమాలిన నిర్భాగ్య జీవనీ!! వాఁడనిన నీకింత యసూయయేలనే! వాఁడుకూడ నీవలె దిక్కుమాలిన పక్షి గాక పచ్చగానుండెనని యా నీదుఃఖము. పాతకీ! నేఁడా ఫీసు నుంచి రానిమ్ము నీపనిపట్టించెద నని మహిషాసుర మర్దనింబోలి యకారణక్రోధ మనస్కురాలై భయంకరాకారంబునఁ గానవచ్చు నా శాకినిం జూచి యాబాల కంపితగాత్రయై కరంబులు నలుపుకొనుచు సలిలపూరితనేత్రయై అమ్మా! కోపింపకుము. ఇంకను జాలప్రొద్దున్నది. మన్నింపుము. నిత్యము నాచిన్నతమ్ముని పూలతో నేనలంకరించుటలేదా. ఈదిన మొంత పాపపుదినమోగాని మధ్యాహ్నము నాయనగారి క్రోధాగ్ని

కాఠిన్యవతివైతివి. మరల నిప్పుడుగూడ నట్లుచేయక రక్షింపుము. ని బల్కుచు నాయువతి పాదంబులఁ గన్నీటిచేఁ దడుపుచు కరంబుల నామె పాదద్వయంబుఁ బట్టుకొనెను. ఏమీ! బండా! నన్నునేలఁ గూలఁ ద్రోచెదవా? కట్టెలంబోలు నీచేతులతో నేల నా చరణంబుల నొప్పించెదవు. చాలు! తీయుము నీనక్కవినయములు నీతీగడింపులు నాకుఁ గ్రొత్త గాదు. ఇదివఱకు ముసలిది యున్నదిగదా యని భయపడుదానను. ఇప్పుడు నిశ్చింతగా నిన్ను ముసలిపిశాచము వాతఁబైచి తరువాత నొక్కింత తృప్తి వహించెదను. దూరముగఁ బొమ్ము" అని శిరముం బాదములదూరముగ నెట్టెఁ. పాతకీ! నీవిక్కడ నాకన్నొక రోగము నాకాసింపుచుఁ బొద్దుపుచ్చక త్వరగా నీపూమొక్కలన్నిటికి నీరుబెట్టి రమ్ము. నేను మాపినతల్లిగారింటికిఁ బోవుచున్నాను. ఇంటిపనులన్నియు మిగిలియున్నవి. బండవలె నిటఁగూర్చున్న నీపను లన్నియు నీతాత ఎవరుచేయుదురు. తిండికి తిమ్మన్న పనికి పోతన్న! యనుసామెత పూర్తిగ నీకనువైనది. పెద్ద పిన్న తారతమ్యములేక అట్లుఁగూర్చుంటివేమి. ఎవరైనఁజూచిన నే నేమో కొట్టితి ననుకొందురు. సవతిబిడ్డ నైనంతమాత్రమున బాధించవలయునా? అని నే నెంతముద్దుతోఁ జూచినను నిత్య మిట్టితప్పులతోడనే మునుఁగుతున్నావు లెమ్ము" అని కఠోర భయానకస్వరమ్మున నాకఠినహృదయ గద్దించెను. పాప మానిర్భాగ్యబాలిక మెల్లనలేచి వసనంబున నంటియున్న ధూళినివదలించుకొనుచు కమ

లారుణ లోచనంబులనుండి జలజల రాలు బాష్పబిందువుల మెల్ల
నపల్లవంబులఁబోలు కోమల హస్తాబ్జంబుల నివారింపుచు గద్గద
స్వరముత్తున నస్ఫుటధ్వనితో "అమ్మా! నన్నా వృద్ధునకు సమ
ర్పింపకుడు. నే నాజన్మాంతమును మీ పాదసేవకు రాలనై స
పర్యలొనర్చు చుండెదను."

యువతి:— నీ పిచ్చుక వాక్యము లెచట నేర్చుకొంటివి? చాలు
నీ సపర్యలు! మమ్మిట్లు వదలుము!! ఏ మిట్లేడ్చెదవు ' ఏడ్చి
ఏడ్చి మీ యువ్వను చంపితివి. ఇఁక మేముంటిమనియూ ఏడ్పుట.
ఇక్కడ యేడ్వకుము. నీ ముసలాయన చెంతకఱిగి ఆయన జీవాం
తము నీజీవాంతము స్థిమితముగా నేడ్వవచ్చును.

సరళ:— అమ్మా! నా ప్రార్థన నాలకింపరా?

యువతి:— నోరుమూసికొని పనుఁజేసికొమ్ము. ప్రార్థనలేదు,
గీర్థనలేదు. నీవలన నీనాఁ డెంత యోపని నష్టమాయెను. నే వ
చ్చుసరికి వంటయైన సరియే, లేనిచో నప్పుడున్నది నీపని అని
బిరబిర వెడలిపోయెను. పాప మాకుందరదన యాకాంతపోవు
డెసకే దృష్టినిగుడ్చి యదృశ్యమైనంతనే యుప్పొంగు దుఃఖాతి శ
యమ్మున హా! జగధీశ్వరా!! నాభావిస్థితినంతయు విషముంబుగ
నొనర్చితివా!!! అని యింక నేమియో అస్పష్టస్వరమ్మునఁ బల్కు
చు మహావృక్షంబు చందంబున భూతలంబున వ్రాలెను.

— 0 —

# పాతివ్రత్యము.

(వెనుకటి తరువాయి.)

పతియు భర్తయెడభార్య "కార్యేషుదాసీ కరణేషుమంత్రీ రూపేషులక్ష్మీ క్షమయాధరిత్రీ భుక్తేషుమాతా శయనేషురంభా షడ్ధర్మయుక్తా కులధర్మపత్నీం".

అనగా మంత్రివలె సమయోచితంబులెఱింగి, మంచి ఆలోచన చెప్పునదిగాను; దాసివలె ఉపచారము చేయునదిగాను; శ్రీమహాలక్ష్మివలె అతిరూప సౌందర్యముగలదిగాను; భూదేవి వలె ఓర్పుగలదిగాను; భోజనముపెట్టునపుడు తల్లివలెను; శయ్యాగృహమునందు రంభవలె; సరస వినోదక్రీడలచే తృప్తి బొందించునదిగాను ఉండవలెను. గావున పతియే దైవమని భావించి త్రికరణశుద్ధిగా నట్టిపతిని షోడశోపచారంబులబూజించుచు సదా భర్తపదారవింద ధ్యానంబుజేయుచున్న మహాపతివ్రతలకు సాధ్యముగాని దొకటైనను గలదా! పూర్వకాలమునందు పాతివ్రత్యముగల చంద్రమతి కార్చిచ్చును ఆర్పివేసెను. దమయంతి తన్నుకోరిన అడవిబోయవానిని కాల్చివేసెను. అనసూయ తన పాతివ్రత్యమును పరీక్షింపవచ్చిన త్రిమూర్తులను బిడ్డలుగాజేసెను. సావిత్రీదేవి తనమగనిప్రాణమును యముడు తీసికొనిపోవుచుండగా వానితోవాదించి విడిపించెను. నళాయని మాండవ్యునిశాపముచే, తనకు వైధవ్యము రాకుండునట్లు తెల్లవారకుండాజేసిన, దేవతలు ప్రార్థింప అనుగ్రహించి తెల్లవారునట్లు గావించెను. తిరువళ్లువనైనారు అను వానిభార్య సుగని

యొక్క ఉపచారములతో నుండగా, యొక తపస్వివచ్చి భిక్షము
డుగ, పెట్టుటకు తామసముకాగా, వాడుకోపముగొని కాల్పు
ట్కైతలంప నామెయెఱింగి కొంగయని తలచితివాయని చెప్పి
నట్లును, ఉండుటచేతనేగదా! పాతివ్రత్యముగల వారిమహిమ
దేవతలచేత ఋషులచేతను స్తోత్రముచేయబడుచున్నది. కావు
న సోదరీమణులారా! అట్టిబుద్ధి మనకందఱకు రక్షకుండగు అవ
రాత్పరుడు అనుగ్రహించుగాక.

ఇక గృహకృత్యములగురించి ముచ్చటించుచున్నదానను. భా
ర్యఅన భర్తకు అర్ధశరీరమనబడును. ఆనామము సార్థకమగుట
కును గృహకృత్యములు అన్నిటిని మగవారికేవిడిచి శ్రమగలి
గించరాదు. ఆపనులను మనమే చేసుకొనవలయును. ఆదాయ
మునకు తగిన వ్యయముచేయుచుండవలెను. ఆదాయవ్యయము
లను గుర్తెఱుగని స్త్రీలుకొందరు విలువగల, నగలిమ్మనియు,
మంచి చీరెలుకొనియిమ్మనియు, విశేషమైన వేడుకలు చేయు
మనియు భర్తను బాధించుచుందురు. వారు చెయ్యజాలనియె
డల మిగులకోపించుకొని వారిమనస్సు నొప్పించుచున్నారు. ఆ
లాగుచేయక సాధ్వియగుసతి తనగృహకృత్యము లతిజాగరూక
తతోడను, దక్షతతోడను, సదా గృహమలంకరించి సాధునకిం
పుగానుండునట్లొనర్చుటయేగాక యాతనికి హితవును మంచి
రుచిగలదిగను బలమునుగల భోజనపదార్థములు సమకూర్చి ని
ష్కళంకములు ప్రేమాపూరితములు అగు మృదు మధురవాక్య

ములచే భర్తకు ఆయాసము బాపవలెను.

ప్రియ సోదరీమణులారా ! బిడ్డలను పెంచుభారము తల్లులయందున్నది. గావున పిల్లలు చిన్నతనమున సమస్తము తల్లులయొద్ద నేర్చుకొనుచున్నారు. కావున మనపిల్లలకు చిన్నప్పటి నుండి విద్యయందు శ్రద్ధయున్న సత్యము, శాంతము, విధేయత, ప్రేమ, ధర్మము, భక్తి, ధైర్యము మొదలగు గుణంబులు పిల్లలకు ఉగ్గుతోను పాలతోను మనము పోయదగినది. పెద్దవారికి పెద్దఎదిగినతర్వాత ఈగుణములు సులభముగాపట్టుబడవు. కావున చిన్నప్పటినుండి నేర్పుటమంచిది. తప్పుచేసినప్పుడు పిల్లలను కొట్టుచుండక మనముచెప్పినమాట వారు వినునట్లుచేసి భయముచూపుటవలనను, ప్రేమచేతను, వారిమనస్సులను మనము వశపఱచుకొనవలయును. మఱియు వారి ఆరోగ్యమును గురించియున్న ఆహారమును గురించియున్ను అతి శ్రద్ధవహించవలయును. ఈపవిత్రయత్నము (ప్రతిస్త్రీలకు అలవాటుపడునట్లుగా) ఆ పరాత్పరుని ప్రార్థించుచు ముగించుచున్నదానను.

వా॥ పద్మనాభమ్మ.

---

శ్రీరస్తు.

శ్రీ హయగ్రీవాయ నమః

# ఉషాపరిణయము.

:o:

నాంది

శా॥ శ్రీరమ్యంబగు ద్వారకన్ వెలసి గా • రీలోలుభక్తాళిలో
వీరాగ్రేసరుఁడైన బాణుననిలో • బింకంబు వారించి క
న్యారత్నంబగు వానిపుత్రికయు వి • ద్యాంబంధివాత్సల్యమిం
పారన్ మన్మనికోర్కెఁ దీరిచినగో • పాలుండు మిమ్మోముగన్

గీ॥ అవనిలోచిత్రిలేఖవా • ద్యఖిలకర్త
విద్యలనుగూడఁ దక్కిన • విద్యలవలె
నేర్చి, సఖుల యభీష్టముల్ • దీర్చినట్టి
సతులఁ గనుభరతమాతమిమ్ • సాఁకుఁగాఁత

సూత్రధారుఁడు:— (నాంద్యంతమున) అబ్బబ్బ! స్త్రీలెంత విద్యావతులైనను, తాము సుందరులన్నమాట మఱచి అలంకారాభిలాషచే నాలసింపకమానరు. పూజ్యులగు సభ్యులు, నాటకప్రదర్శనమునకై తొందర పడుచుండుటయు, నీమె ఆలసించుటయు నాకుఁగష్టముగా నున్నది. అయిన నింకొకసారి వేగమురమ్మని పిలిచెదను.

నటి:— (ప్రవేశించి) ఆర్యా! తిరుగా నన్నుపిలువవలసినంత శ్రమ మీకుఁ గలుగనీయను. మీమాటలన్నియు వినఁబడుచునేయున్నవి. ఏమిశెలవు. (అని నమస్కరించును.)

సూ:— చంద్రముఖీ ! రసికాగ్రేసరు లందఱును రంగస్థలమునఁ గిక్కిరిసి నాటక దర్శనోత్సుకులై యుండుటచే తొందర పడితిని. దాని కేమి గాని నీదర్శనమిచ్చితివి. ఇఁక నీ వసంతమునుగూర్చి పాడి నీగానామృతమున వీరి వీనుల కించుక సంతసమొనఁగూర్పుము.

నటి:— నేనా! రసికాగ్రేసరుల మనంబులకు సంతస మొనఁ గూర్పఁగలదాననుం సంగీత, సాహిత్యాద్యనేక విద్యా విశారదులును, భరతపుత్రులును అగు మీా యెదుట నా వోరాడునా ? సెలవైనది. గాన నా నేర్చినకొలఁది పాడి చూచెదను.

నాటకురంజి రాగం : ఆదితాళం

వాసంత సమయా నఁదమే బ్రిహ్మ్ర సందము॥
వాసవు బ్రోవ రావ - కాసురు జంప హరి - వసుధఁ బుట్టిన
కాలము ॥వా॥
కుంద మందార మక - రందముగ్రోలు నిం - దిందిరాఝుంకార
నాదము ॥వా॥
అందమౌ పూవుల ముత్యముల - చందమున తోచు హిమ-
బిందునందోహ సుందరము ॥వా॥
సుందరుల మంద హాస - కందళిత వదనార - వింద కళాభి
రామము ॥వా॥

గుజ్జు మామిడి చెట్ల - కొమ్మల గూర్చుండు - కోకిలా లాప
గానము ॥వా॥
చెలువగు నుపవన - సీమల నేతెంచు - మలయమారుత -
సౌరభము ॥వా॥
మంతనమున కంత వ - సంతుల నర్పించు - కాంతల హృదయ
నిశ్చలము ॥వా॥
కమల కల్హారా జల - ఖగకుల శోభితమౌ - కాసార నీర
నిర్మలము ॥వా॥

సూ:- ఆహా ! ఏమి యానందము. ఏమిచిత్రము !!

గీ॥ మాటలాడెను సభ్యులు • మానుసైరి
మిన్నకుండి వాద్యముల్ • మిన్నుముట్టె
జీవులకు జోల పాట ని • ర్జీవులకును
మేలుకొలుపయ్యెఁ గాంభోజి • నాటి పాట.

నటి:- ఆర్యా ! నేఁడొక నాటక మాడుటకు సిద్ధముగ నుండుమని తెలవిచ్చి యుండిరి. ఇపు డేనాటక ప్రదర్శనమున కాజ్ఞ యొసంగెదరు ?

సూ:- సఖి ! తెలిసియు తెలియని దానివలె నడిగెద వేమి. సభ్యులందఱును "ఉషాపరిణయ నాటకము" నే వినఁ గోరుచున్నారు.

నటి:- ఆర్యా ! ప్రజలమానసక్షేత్రంబుల నీతిబీజములను నాట గలుగునదియే నాటకము గదా ! మన యీనాటకము

వలన నట్టి నీతి బీజముల నాఁటఁగలము.

సూ:- సీ॥ కించిజ్ఞుఁడైై మీఁదు • క్రిందెఱుంగని భృత్యు
శిక్షింప నేర్పును • శివుని పాత్ర
పలచినవానిత • ప్పకవరించెడు దీక్ష
కల్గింపఁగల యుషా • కన్య పాత్ర
ఎట్టికష్టములైన • నిష్ఫలలైపడు
రీతి నేర్పును చిత్ర • రేఖ పాత్ర
పాపినైనను, నను • తాపినైై సుఖయించు
జ్ఞానంబొసంగును • బాణు పాత్ర

గీ॥ తనను నమ్మినవారి సం • తానరక్ష
చేయుచతురిమ నేర్పు శ్రీ • కృష్ణ పాత్ర
కావలయునన్న నెన్నియో • గలవు, బుద్ధి
బలము నుపయోగపఱచిన • కొలఁది వెలఁది.

మరియు శ్రీమద్భాగవతమున బమ్మెర పోతనకవి గారిటుల ననువదించుచున్నారు.

" క॥ శ్రీకృష్ణుని విజయంబగు
నీకథ బఠియించువార • లెప్పుడుజయమున్
గైకొని యిహపరసౌఖ్యము
లాకల్పోన్నతి వహింతు • రవనీనాథా. "

నటి:- ఆర్యా! ఇట్టి నీతి, భక్తి, శృంగారరసములఁచే నొప్పు

నీనాటకమును రచించిన కవియెవరు.

సూ:- ఉ॥ కాంచనమాల, రాణియనఁ • గానుతిఁగన్న భవాని గాధలాం
ధ్రించిత నాటకంబులుగ • రాజిలఁ జేసిన కల్లెపల్లె నా
మించుకులోద్భవుండు బుధ • మిత్రుఁడు శ్రీ శివరామసూరియే
చందలనేత్ర యీకృతికి • సత్కవి; నీవు నెఱుంగుదాతనిన్

నటి:- నాథా! తెలిసినది. ఇఁకఁ (బశ్నోత్తరములతోఁ గాలయాపనముఁ జేయవలసిన ప్రయోజనములేదు. అదిగో చూడుడు.

గీ॥ పూర్ణహిమధాము నేలు నె • మ్మోముసోల
జలజములఁబోలు కనుల భా • వ్యములు రాల
కొప్పువిడివ్రేల వయ్యెద • కొంగు దూఱ
వచ్చుచున్నదుషాకాంత • బహుళచింత.

సూ:- ఇఁక మన మిచటనుండఁగూడదు. పోదముపద ... ...
(నిష్క్రమింతురు.)

—— 0 ——

# ఆంధ్రపరిశోధకమహామండలి,

## పిఠాపురము.

———:o.———

### పంచమ వార్షికోత్సవ మహాసభ.

డిశంబరు నెల తే 17, 18 దీలయందు చిత్రాడ యందు మ॥ రా॥ రా॥ శ్రీ కె. వి. లక్ష్మణరావుగారి యధ్యక్షతక్రింద నీసభ జరుపఁబడెను. పెక్కుమంది ప్రముఖులును, పరిసరగ్రామవాస్తవ్యులును సభ నలంకరించిరి. ఆదిపూడి సోమనాథరావుగారు స్వాగతపద్యములను, ఉమర్ అలీషాకవిగారు ఆశీర్వచన పద్యములను చదివిరి. సాహిత్యాభివృద్ధినిగురించిన పండితోపన్యాసాదులతో సభ పండితపామర రంజకంబుగ జరుపఁబడి జయజయ ధ్వానములతోను, మహామండలికి అభివృద్ధికరమగు మంగళాశీర్వాదములతోను జయప్రదముగ ముగింపఁబడెను.

ఆరెండుదినములు, పిండివంటలు అన్నపానాదులు, ఫలహారాదులతోడ నెల్లవారును సత్కరింపఁబడిరి. అధ్యక్షోపన్యాసము, నాతికఠినము గు మృదుమధురశైలిని చదువఁబడినది. అయ్యది ఈసంచిక కన్న నధికముగు పుటలుగలదగుటచే నిందు ప్రచురింపఁజాలక పోయినందులకు చింతిల్లుచున్నారము.

ఆయుపన్యాసమున, 1783 సంవత్సరము మొదలిదవఱకు నూతనపరిశోధనలఁ జేయఁబూనుకొని మనకుమార్గదర్శకులైన నీక్రింద నుదహరింపఁబడినవారి పరిశ్రమనుస్మరించి వారినిరపేక్ష కృషికి కృతజ్ఞతను జూపిరి.

1. కర్నల్ కాలిన్ మెకంజిదొరగారు 2. కావలి వెంకట బొర్రయ్యగారు 3. కావలి రామస్వామిగారు 4. బ్రౌన్ దొరగారు 5. బుక్కపట్టణపు రాఘవాచార్యులుగారు 6. మహామహోపాధ్యాయ పరవస్తు రంగాచార్యులుగారు 7. గురుజాడ రామమూర్తి పంతులుగారు 8. కందుకూరి వీరేశలింగం పంతులుగారు 9. వేణుగోపాల చెట్టిగారు 10. జయంతి రామయ్య పంతులుగారు 11. మానవల్లి రామకృష్ణకవిగారు 12. కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రిగారు 13. చిలుకూరి వీరభద్రరావుగారు 14. ప్రభాకరశాస్త్రిగారు 15. వంగూరి సుబ్బారావుగారు 16. బుర్రా శేషగిరిరావుగారు 17. ఆంధ్రేతిహాస పరిశోధకమండలి 18. వేంకటరమణ కవులు

నన్నయకుం బూర్వము వ్రాయంబడిన శాసనములయందలి కొన్ని తెలుగుపద్యముల నుదహరించిరి. హైదరాబాదు రాజ్యము పరిశోధనకు ముఖ్యస్థానమని తెలిపిరి.

ఆ రాజ్యమునందలి తెలంగాన్ అను పూర్వభాగమునందలి 8 జిల్లాలే మనలోని బ్రాహ్మణ, బ్రాహ్మణేతర జాతులలోని నాడులకు మూలస్థానములని సోదాహరణముగా తెలుపుడు చేసిరి.

చిత్తాబఖానుండే (బ్రిగ్స్) భాషాంతరీకరించిన తురుష్కచరిత్రలో, కృష్ణదేవరాయలు కళింగముమీదికి దండెత్తిపోయినప్పుడాతని నెదిరించిన, సీతాపతియని స్పష్టీకరించిరి.

ఇట్లు పూర్వాచార్య సంస్మరణముగావించి వాఙ్మయ సంబంధమైన కొన్నినూతన పరిశోధనలగురించి ముచ్చటించిరి.

# మా
# ఆంధ్రలక్ష్మి.

మాజన్మదేశాన * మాఆంధ్రరాజ్యాన
సకలకళలలోన * సకలవిద్యలలోన
సఖులయాత్రలలోన * సుఖముగనువసియించి
మమ్ముద్ధరింపవే * మాఆంధ్రలక్ష్మి.

మాదేశమందున్న * మహిళామణులకన్న
విద్యలందునమిన్న * వెలదులేలేరన్న
వైదుష్యసంపదల్ * వనితలందఱకిచ్చి
మమ్ముద్ధరింపవే * మాఆంధ్రలక్ష్మి.

మాదేశమునుగన్న * మాసంపదలుగన్న
మావిద్యలనుగన్న * మావైఖరులఁగన్న
హేళనంబుగనున్న * దేవిధంబునఁగన్న
మమ్ముద్ధరింపవే * మాఆంధ్రలక్ష్మి.

పావిత్రిసములైన * సాధ్వీమణులనిచ్చి
భీమార్జునులఁబోలు * వీరులనుబుట్టించి
గోగణంబులనిచ్చి * గొప్పసంపదలిచ్చి
మమ్ముద్ధరింపవే * మాఆంధ్రలక్ష్మి.

# ఆంధ్రలక్ష్మీ గ్రంథమాల.

బరంపురం

జ్ఞానదాయకములు, నీతిబోధకములు, సర్వజన గ్రాహ్యములునగు మనోహరములైన గ్రంథములు ప్రకటింప బహు ను. వీనిని మాచే వెలువరింపఁ బడుచుండు "ఆంధ్రలక్ష్మీపత్రిక" యందే ప్రచురింపఁదలంచితిమి. గాని అయ్యది మాసపత్రికయగుటచే నెల నెలకుఁ దునకలు తునకలుగా సంవత్సరమంతయు నిచ్చుచుండుటకంటె నొక్కొక్కతటి నొక్కొక్క సంపూర్ణ గ్రంథము చదువరులకిచ్చుట మేలని నిశ్చయించి "ఆంధ్రలక్ష్మీ గ్రంథమాల"యను పేరిట సంవత్సరమునకు మొత్తముమీఁద నెనిమిదివందలపుటలకు మించకుండునటుల నాలుగుగ్రంథములఁ బ్రచురింప నెంచితిమి.

ఈగ్రంథములకు నెవ్వారును ముందు చందా యియ్యనక్కఱలేదు. ప్రవేశ రుసుముక్రిందమాత్రము ముందుగా రూ 0 4 0 పంపినచాలును. అట్టివారికి గ్రంథములు సిద్ధముకాఁగానే వాల్యూపేబిల్ ద్వారా బహు స్వల్పమైన వెలకుఁ బంపుచుందుము. శ్రేష్ఠమైన నున్నని కాగితముమీఁద నచ్చువేసిన గ్రంథములు అంచెకూలి మొదలైనవి మేమేభరించి 100 పుటలకు రూ 0 6 0 చొప్పున నిచ్చెదము. వేయిమంది శాశ్వతపు చందాదారులు సమకూడిన యెడల గ్రంథముల వెల నింకను తగ్గింపఁగలము. చందాదారులు కానివారికి మా గ్రంథములు అంచెకూలి గాక

100పుటలకు 0 8 0చొప్పున నియ్యఁబడును. అయినను ఆంధ్ర సోదరసోదరీమణుల సహాయ్యములేనిదే యుద్యమము కొనసాగనేరదు.

మహారాజులు, రాజులు, జమీందారులు ఇతర లక్ష్మీపుత్రులును ఇట్టి యుద్యమములకు ధనరూపకమైన కేలూఁత యొసంగుదురుగాఁక.

ఈగ్రంథమాలలో ప్రచురించిన గ్రంథములను గురించి తమయభిప్రాయమును తెలుపఁగోరువారును, ప్రచురించుటకు గ్రంథముల వ్రాయఁదలచినవారును ఈదిగువ పేర్కొనఁబడిన సంపాదకునితో నుత్తర ప్రత్యుత్తరములు నలుపవలెను.

మేనేజరు
ఆంధ్రలక్ష్మీకార్యస్థానము
కరణివారివీధి, బరంపురం (గంజాం)

# గ్రంథస్వీకారము.

1. అర్థశాస్త్రచంద్రిక (ప్రథమభాగము) ఇయ్యది గోవిందరాజు హరిశ్చంద్రరావుగారిచే రచియింపఁబడి చిన్నసైజున ముద్రింపఁబడినచక్కని గ్రంథము. ఇందు యంత్రములవలనఁ గలుగు ననర్థములును చేతిపనులవలనఁ గలుగు లాభములును జనులు భాగ్యవంతులై సుఖించుటకు మార్గములును సంక్షేపముగా వివరింపఁబడినవి. వెలరూ 0 4 0 గ్రంథకర్తగారికి కాకినాడ వ్రాసిన బడయఁగలరు.

# ఆంధ్రలక్ష్మి

ఇది స్త్రీల యుపయోగార్థమై ప్రచురింపఁబడు మాస పత్రిక. ఇందు పూర్వసాధ్వీమణుల చరిత్రములు, విద్యావతులై పేరుఁ గాంచిననవీననారీమణుల చరిత్రములు, సుబోధకములగు చిన్నకవలలు, కథలు, నాటకములు, పాటలు మొదలగు స్త్రీల కుపయుక్తములగు పెక్కు విషయములు ప్రకటింపబడును. అవ్వియు స్త్రీవిద్యాభిమానులగు పండితులవల్లను, విదుషీమణుల వల్లనున్ను వ్రాయఁబడుచుండును.

చందా వివరములు.

| | |
|---|---|
| పోషకులకు సం॥రం॥ | రు 10—0—0లు |
| సహాయులకు | 5—0—0 |
| చందాదారులకు | 2—0—0 |
| విడిపత్రిక | 0—4—0 |

ప్రకటన రేట్లు.

| | | | |
|---|---|---|---|
| నెలకు నిండుపుటకు | రు 2-0-0 | సంవత్సరమునకు | 20-0-0 |
| పంక్తి 1కి | 0-2-0 | ఆరుమాసములకు | 11-0-0 |


శ్రీమతి కళ్ళేపల్లె వెంకటరమణమ్మ

పత్రికాధిపురాలు, కురవివారివీధి, బరంపురం (గంజాంజిల్లా)

Printed and Published By K. Sivaramiah
At the Andhra Lakshmi Press, Berhampore Ganjam [Dt]

# మెసర్సు, బి. యస్. రావు బ్రదర్సువారి

## ఆయుర్వేదఔషధరత్నములు.

## అమృతమంజరి.

హిస్టీరియా అను మూర్ఛరోగము, బుద్ధిమాంద్యము, నరములదుర్బలము, శ్వేతప్రదరము, రక్తప్రదరము, గర్భాశయ సంబంధమగు వ్యాధులు నివర్తించుటయందు మిగుల ప్రసిద్ధికెక్కినది. స్త్రీలకు శరీరబలము, పుష్టి సంతానయోగ్యత కలిగించును. ఇది అశోకవటి, అశోకారిష్టులకంటె అధిక గుణములిచ్చును 30మాత్రలు రు 2-0-0లు

## అర్శాంతకవటి.

పలుమార్లు ప్రాణభీతికలుగ జేయుచుండు మూలవ్యాధి (అర్శాంకురములు) మూలశంక, జ్వరము, మలద్వారమునకష్టము, తాపము మొదలగు ఉపద్రవములునివర్తించును. కొన్ని దినములుపుచ్చుకొనిన మూలవ్యాధి నిర్మూలమగును. ఇదియొక అనుభవసిద్ధౌషధము. దీనిపుచ్చుకొని వందలకొలది రోగులు ఆరోగ్యముపొందియున్నారు. 40, కి రు 5-0-0లు, తైలం రు 1-0-0

## ఋతుశూలహరి.

ఋతుశూలబాధ భరింపజాలక ఎందరోస్త్రీలు చావుకైనను వెరువక మృత్యుదేవతను సన్నిహితునిగ కోరుచుందురు. ఈఋతుశూల ముట్టుమునపుడుగాని, అంతస్పూర్వము గాని, ముట్టయినపిమ్మట గాని పీడించుచుండును; ఎంతకాలమునుండీవ్యాధి పీడించుచున్నను యీఋతుహరౌషధము సేవనవలన వ్యాధినిర్మూలమై ఒకప్పుడైనను పీడింపకుండునని చెప్పినసమ్మజాలరేమో! గాని ఒకమారు మూడుడబ్బీలుపయోగించిన వారికి నిజము తేటపడును.

15మాత్రలు రు 0-12-0లు.

వలయువారికి మావిలాసము,

మెస్సర్సు, బి. యస్. రావు బ్రదర్సువారి ఔషధాలయం

బరంపురం, [గంజాం.]

# అమృతోషధి.

నూతనముగా ఓషధ రాజములచే తయారుకాబడినది- ఇది తలనొప్పులు మాన్పును- పార్శ్వనొప్పులను పారద్రోలును. వాతనొప్పులను హరింపచేయును. విషజ్వరాలను నివారణ చేయును.

వెల డబ్బా 0-8-0

# తామర నాశని.

తామర అను చర్మవ్యాధులను అతి త్వరితగతిని మాన్పును. ఈవ్యాధి శరీరమంతటను వ్యాపించి చూచుటకు అసహ్యతను కలిగించును. ఇట్టిరోగములు మాన్పుటకిది ప్రఖ్యాతిగాంచియున్నది. ఇంకను గజ్జి, చిడుము మొదలగు చర్మవ్యాధులనుకూడ మాన్పును.

వెల డబ్బా 0-5-0

# పరిమళానంద పొగాకు మసాల.

ఈమసాల సుప్రసిద్ధపుగాకుచేతను; ఆరోగ్యముకలిగించు ఓషధ ద్రవ్యములచేతను తయారు చేయబడినది- తాంబూలములో వేసుకున్న మనస్సును రంజింపజేయును.

వెల అరపౌను ప్యాకెట్టు 1కి 0-6-6

ఇవిగాక మావద్దను మంచిరకము వాసననూనెలు, లైము జ్యూసు గ్లిసరైను మున్నగు ద్రావకాలు. ఏజంటులకు మంచి కమీషను ఇవ్వబడును కొనువారే పోస్టుఖర్చులు భరించవలెను.

వలయువారు:—

టి. యన్. మూర్తి అండ్ కో.

బరంపురం (గంజాం)

# కమల.

ఇది 'గోల్డుస్మిత్' అను ఆంగ్లేయకవివర్యునిచే వ్రాయబడిన 'హెర్మిట్', అను దానిననుసరించి ముద్దులుమూట గట్టుచుండు శైలిలో రసవంతములగు గీతపద్యములతో వ్రాయంబడినది. ఇందునొక రాజపుత్రిక తాను మనస్పూర్తిగా ప్రేమించుకొనిన సాధుని ధనమదాంధతచే మొదట తనమనస్సున మాత్రముగాని వరింపకుండుటయేగాక విడువఁ గొంతవడికి పశ్చాత్తాపమునొంది వానిన్వేషింప నతికోర్కెతో నడవిలో కష్టనష్టములుపడి తుదకు ప్రేమించుటయుం జదివి తీరవలెను. వెల రు 0-2-0 లు.

# శ్రీ వరలక్ష్మీ శతకము.

ఇది లక్ష్మీభక్తుల కత్యంతోపయుక్తమగు భక్తిరస ప్రధానమగు పద్యములచేనొప్పు నూతనశతకము. ఇంతియేగాక యిందు నీతి మత సంఘ విషయికములగు పద్యములుకూడఁగలవు. శైలియెంతయు మధురము, వెల రు 0-2-0

# శ్రీ మహాలక్ష్మీ పూజపాటలు.

ఇవి శ్రీమతి కళ్లేపల్లి వెంకటరమణమ్మగారిచే నప్పుడప్పుడు రచియింపబడి ప్రచురింపఁబడిన పూజపాటలు మంగళహారతులు, క్రోడీకరించి ప్రకటింపబడినవి. వెల రు 0.2.0లు.

# ఏకాంతసేవకీర్తనలు.

ఇందు గోపికల యొక్కయు లక్ష్మీనారాయణుల యొక్కయు ఏకాంత కలహములు, తిరుపతి మొదలగు వైష్ణవాలయములందు జరుపబడు సేవావిశేషములు [illegible] బడిన కీర్తనలును, తదితర భక్తికీర్తనలును గలవు. వెల రు 0-2-0లు.

# కాంచనమాల.

ఇదియొక చక్కని నాటకము. ఇందు ఔరంగజేబు పుత్రికయగు కాంచనమాలయును, మహారాష్ట్రీయుడగు శివాజీకిని జరిగిన విచిత్రవివాహము, ఔరంగజేబు శివాజీలకు జరిగిన సంభాషణము, మహారాష్ట్ర మహమ్మదీయ యుద్ధము, శివాజీ చెరనుండి తప్పించుకొనుట, మొదలగు సంశయములు. పాత్రమును గొనవలయునదివినఁగాని విడువబుద్ధిపుట్టనేరదు. వెల రు 0-8-0లు

మా ఆంధ్రలక్ష్మి చందాదారులకును, పుస్తక భాండాగారములకును సగము వెలకు పై గ్రంథము లివ్వబడును

ఆంధ్రలక్ష్మి కార్యాలయము, బరంపురము, గంజాంజిల్లా.

---

# ప్రకటన.

జీతముపైనగాని మంచికమీషను పద్ధతిని గాని ప్రతి జిల్లాయందును, చందాదారులను గూర్చి ఆంధ్రలక్ష్మి మాసపత్రికకు విశేషవ్యాప్తి యొనర్పగల నమ్మకమైన యేజంట్లు కావలెను. వివరములు వలయువారు వ్రాసి కనుగొనవలెను

మేనేజరు,
ఆంధ్రలక్ష్మి కార్యస్థానము,
కరివివారివీధి. బరంపురం, [గంజాంజిల్లా]

---

# 1923 జనేవరి· 1923

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఆది ... | | 7 | 14 | 21 | 28 |
| సోమ ... | 1 | 8 | 15 | 22 | 29 |
| మంగళ ... | 2 | 9 | 16 | 23 | 30 |
| బుధ ... | 3 | 10 | 17 | 24 | 31 |
| గురు ... | 4 | 11 | 18 | 25 | |
| శుక్ర ... | 5 | 12 | 19 | 26 | |
| శని ... | 6 | 13 | 20 | 27 | |

# రాజపోషకులు.

శ్రీ జనార్దనపాఢి దివాన్ బక్షి మహాపాత్రులుంగారు, మాల్కాదాయ బ్యూపర

శ్రీ వరదా కామేశ్వరరావు నాయుడుగారు

శ్రీ శ్రీ శ్రీ మహారాణీ సాహెబా వారు, తునిసంస్థానము

శ్రీ శ్రీ శ్రీ రాణీ కాకర్లపూడి అప్పలనరసాయమ్మ అయ్యగారు

రామచంద్రపురం

శ్రీమతి వాడ్రేవు పద్మనాభమ్మగారు, పిఠాపురం

## పోషకులు.

శ్రీమతి గాడె చూడుకుడతమ్మగారు

" గజవిల్లి సుభద్రమ్మగారు

" దిగుమర్తి రాజ్యలక్ష్మమ్మగారు

" ఉన్నవ మహాలక్ష్మమ్మగారు

" పేర్ల అన్నపూర్ణమ్మగారు

" చోరగుడి కైలాసమ్మగారు

" దుగ్గిరాల రమణమ్మగారు

" కోమ్మూరు లక్ష్మీనరసమ్మగారు

" వేముల చంద్రమతమ్మగారు

" చతుర్వేదుల సుబ్బమాంబగారు

మ॥రా॥రా॥ రావుబహదూరు సత్యవాడ సూర్యనారాయణ ప్రిన్సిపాల్ గారు

" వైశ్యరాజు సూరయ్యరాజుగారు (పంతులుగారు

" ఆత్మకూరి బుచ్చయ్యశ్రేష్ఠిగారు

" ఆయుర్వేదరత్న బి. శ్యామసుందరరావు బి.ధర్స్

మ॥రా॥రా॥ బెందాళం మత్యుంజయనాయుడు గారు

„ బల్లిడి నారాయణనాయుడు గారు

„ వలపల కామోజీనాయుడు గారు

„ కోకా అప్పారావు నాయుడు గారు

„ అప్పికట్ల జంబునాథం పంతులు గారు

„ మురుకుట్ల శివరామయ్య భక్త గారు

„ వల్లె శివ్వయ్య గారు

# సహాయులు.

శ్రీమతి వరహాగిరి వెంకటసుబ్బమ్మగారు

„ మారెళ్ల సుబ్బలక్ష్మమ్మగారు

„ నాళం రామలింగయ్యగారు

„ తాడిమేటి శేషగిరమ్మగారు

„ శంభాన సీతాయమ్మగారు

„ కొమ్మూరు వజ్రమ్మగారు

„ ఉన్నవ వెంకట సత్యనారాయణమ్మగారు

„ కొల్లూరు సోదెమ్మగారు

„ పులిపాకం వెంకటరమణమ్మగారు

„ కావలి వెంకటరత్నమ్మగారు

మ॥రా॥రా॥ వేమూరి లక్ష్మీనారాయణరావుగారు

„ పోచిరాజు రాజేశ్వరరావుగారు

„ అక్కినపల్లి కన్నయ్యపంతులుగారు

„ నూతి రామమూర్తిగారు

„ కొంచాడ సన్యాసిబుద్ధిగారు

„ శ్రీరాజా విక్రమదేవ వర్మగారు

మ॥రా॥రా॥ ప్రభల లక్ష్మీనరసింహంపంతులుగారు

„ కల్లేపల్లి రాజేశ్వరరావుగారు

" కొల్లేపల్లె యజ్ఞవరాహమూర్తి గారు
" కొటికొండ లక్ష్మీనారాయణ గారు
" కొల్లేపల్లె పార్వతీశ్వరశాస్త్రి గారు
" జయంతి లచ్చయ్యపంతులు గారు
" మోటమర్రి సీతారామయ్య గారు
" కోట్ని కృష్ణమూర్తి శ్రేష్ఠి గారు
" తిత్తి బలరామయ్య నాయుడు గారు
" తిత్తి జానకిరామయ్య నాయుడు గారు
" అయినాల బాపనయ్య నాయుడు గారు
" కూడిమి వెంకటస్వామి నాయుడు గారు
" దూసా బలరామస్వామి నాయుడు గారు
" శ్రీ జనార్ధనపాఢీ ఖడంగా గారు
" సెట్టి అప్పలస్వామి నాయుడు గారు
" మహాంకాళి శ్రీనివాసరావుపంతులు గారు

## ఆంధ్రలక్ష్మి. మొదటిసంపుటము.

ఇందు రుక్మిణీ వాసంతికా నవలలును, నీతి మత సంఘాది విషయిక లేఖలు, కథలు, వ్యాసములు, పద్యములు, పాటలు, మంగళహారతులు మొదలగునవి గలవు వెల రు 2-0-0 పోస్టేజీ ప్రత్యేకము.

ఆంధ్రలక్ష్మి చందాదారులకు సగము వెలకే ఈయబడును.

శ్రీ

# ఆంధ్రలక్ష్మి

పత్రికకు వార్షికోత్సవాశీర్వచన పద్యములు.

గీ॥ శ్రీమదాంధ్రలక్ష్మిపత్రి * కామతల్లి
సంతసమొసంగు వార్షికో * త్సవపువేళ
తగినస్త్రీవిద్య కొసఁగుప్రో * త్సాహలీల
నలరు, మలరింపుమమ్మ * విద్యామతల్లి.

క॥ తమి కళ్ళేపలె వేంకట
రమణమ్మ, సుసాధ్వి, లోక • రంజనమునకై
క్రమమొప్పనడుపు పత్రిక
సమాయి కోదారలీల • సదయము వాణీ.

క॥ దుందుభి వర్షంబిది, యా
నంద విజయ మొసగుమమ్మ • నతసుగుణాఢ్యే.
యందు "మహిళాజన పఠన
మందిర" మిదె వందనములు • మన్నన వాణీ

గుండు అచ్చమాంబ

# శ్రీమతి కళ్లేపల్లె వెంకట రమణమ్మ
పత్రికాధిపురాలు

# విషయసూచిక.


1. ప్రార్థనము:— శ్రీయుత కళ్లేపల్లె శివరామయ్యగారు
2. బాలసీతికథ:— పత్రికాధిపురాలు
3. సతీహితము:— ఒక బాలిక
4. సుమతి:— శ్రీమతి వేముల చంద్రమతమ్మగారు
5. గృహిణీ విచారణ:— శ్రీయుత కురవి రామశాస్త్రిగారు
6. సుభాషితరత్నావళి, జీవబోధ [ ప్రథమసోపానము ]
శ్రీయుత గాణాపత్య కళ్లేపల్లె వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రిగారు
7. సరళ:— ఒక బాలిక
8. జనార్దనుడు:— శ్రీయుత వారణాసి రామలింగమూర్తి [గారు
9. ఉషా పరిణయము:— శ్రీయుత కళ్లేపల్లె శివ రామయ్యగారు


# విజ్ఞప్తి.

అనివార్యములగు కారణాంతరములచే నీసంచికను సకాలమున వెలువరింపఁజాలమికి మాచందాదారులు మన్నింతురుగాక.

పత్రికాధిపురాలు.

# గ్రంథ స్వీకారము.

1. భక్తిరసామృతము:— ఇయ్యది (బ్రహ్మశ్రీ) ఆత్మూరి లక్ష్మీనరసింహ సోమయాజులగారి పౌత్రియు, గుంటూరు వాస్తవ్యులగు చిమ్మకుర్తి బసవయ్యగారి ధర్మపత్నియు నగు సత్యవతమ్మగారిచే రచింపఁబడినది. ఇందు మృదుమధురములై ముగ్ధులకు నుల్లము భక్తిపైని మొగ్గుచు నూఱుపద్యములు నాలుగువందలకుమించి గలవు. ఇయ్యవి యొక మకుటముగల శతకము కాదు గాని మొదటిది వృత్తశతకమనియు, రెండవది కంద శతకమనియు, మూడవది గీతశతకమనియు, నాల్గవది సీసశతకమనియు భాగింపఁదగియున్నది. ప్రతిభాగమును జదివిన నసర్గళకవితాధార, నాతికఠినశైలి. ద్రాక్షాపాకము, భక్తిరసమును మనము నానందాబ్ధి నోలలాడించుచుండును. స్తోత్రము హరిహర హిరణ్యగర్భుల కభేదభావముతోఁ జేయఁబడియుండుటచే సర్వజన పఠనీయము. వెల రు 1—0—0

2. చిత్రకందపద్య రత్నాకరము:— ఇయ్యది నాదెళ్ల పురుషోత్తమకవిగారిచే రచింపఁబడిన కొన్ని గ్రంథముల నుండియుఁ జాటువుల నుండియు చిత్రబంధగర్భకందముల నేరి కూర్చిన గ్రంథము. చతుర్విధ కవిత్వసారస్యమును చూతమనుకొనువారికి ప్రీతికరము. దీని వెల రు 0 6 0లు

స్త్రీలకును విద్యార్థులకును మాత్రము రు 0 3 0లు